ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY



తూర్పుగోదావరి
జిల్లా వార్తలు
గురువారం 23 మే 2024 | 5

బొమ్మూరులో కత్తితో బెదిరించి.. 40 కాసుల బంగారం చోరీ
- 3లో

రంగులూ.. హంగులే చదువేది?



- జగన్ జమానా ఐదేళ్ల నిర్వాకం
- నాడు-నేడుకు వందల కోట్లు
- రోజుకో కొత్త సిలబస్.. పూటకో ట్యాబ్
- విద్యార్థులు, ఉపాధ్యాయుల్లో గందరగోళం
- ప్రభుత్వ విద్యార్థిపై ప్రైవేటు పైచేయి

'పాఠశాలలకు రంగులేస్తున్నాం.. టోఫెల్, సీబీఎస్‌సీ, ఐబీ ప్రవేశపెడుతున్నాం.. ఇంటరాక్టీవ్ ఫ్లాట్ ప్యానల్స్ బిగించాం.. ట్యాబ్‌లు ఇస్తున్నాం.. గోరుముద్ద తినిపిస్తున్నాం..' ఇదీ సీఎం జగన్ ఐదేళ్లలో పదే పదే కొట్టిన టముకు. అలాగైతే ప్రభుత్వ విద్యార్థి ప్రైవేటు విద్యార్థిని మించిపోవాలి. కనీసం సరిసమానం కావాలి. కానీ అలా జరగలేదు. ఈ ఐదేళ్లలో ప్రభుత్వ పాఠశాలల నుంచి ప్రైవేటుకు వలసలు ఎక్కువయ్యాయి. ప్రతి ఏడాది ఫలితాలు కూడా ప్రభుత్వ తీరును వెక్కిరించే విధంగా ఉంటున్నాయి. ఈసారి కూడా అదే జరిగింది. రాష్ట్ర ప్రభుత్వ విద్యార్థుల అభ్యసన సామర్థ్యం తగ్గడంపై 'ఆంధ్రజ్యోతి' ప్రత్యేక విశ్లేషణాత్మక కథనం ఇది...

(రాజమహేంద్రవరం -ఆంధ్రజ్యోతి)

రాష్ట్రప్రభుత్వ విద్యార్థులకంటే ప్రైవేటు పాఠశాలల విద్యార్థులే మెరుగ్గా ఉన్నారంటూ పాఠశాల విద్యాశాఖ ముఖ్య కార్యదర్శి ప్రవీణ్ ప్రకాశ్ తాజాగా అసహనం వ్యక్తం చేయడం జగన్ ప్రభుత్వం ఆర్భాటాలకు పోయిందనడానికి రుజువుగా నిలుస్తోంది. కొద్దినెలల కిందట ఆయన ప్రభుత్వ పాఠశాలల్లో కలియదిరిగారు. ఆ రిజిస్టరు, ఈ పుస్తకం అంటూ హల్‌చల్ చేశారు. తీరా ఫలితాలు చూస్తే ప్రభుత్వ పాఠశాలల పరిస్థితి దయనీయంగా ఉందని చివరకు బోధపడింది. వాస్తవానికి రాజకీయ ప్రచారంలో భాగంగా రంగులు, హంగులకు ప్రాధాన్యం ఇవ్వడంతో బోధన నీరసించింది. ఉపాధ్యాయులకు అసలు పనులకంటే కొసరు పనులు ఎక్కువైపోయాయి. రోజుకో సిలబస్, పూటకో ట్యాబ్ అంటూ స్థిమితం లేని విధానాలతో విద్యార్థులు అయోమయానికి గురయ్యారు. తరగతి గదుల్లో ఉండాల్సిన ఉపాధ్యాయులను జీతాలు కూడా ఇవ్వకుండా ప్రభుత్వం వేధించి చివరికి వారిని రోడ్డెక్కించింది. ప్రభుత్వ సెక్టారులో చదువు చతికిలపడడానికి అసలు కారణం వైసీపీ పాలకుల తీరేనని అంతర్గతంగా విద్యారంగంలో చర్చించుకుంటున్నారు. ఈ ప్రభుత్వం వచ్చాక క్రమంగా గాడితప్పి అస్తవ్యస్తంగా మారిన విద్యా వ్యవస్థలో విద్యార్థికి ఉపాధ్యాయులకు పెనవేసుకుపోయిన కంటికి కనిపించని అనుబంధం పలచబడి బోధన ప్రమాదంలో పడిపోయిందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఎంతసేపూ ప్రచారమే పరమావధిగా ట్యాబ్‌లు, ఫ్లాట్‌ప్యానల్స్, విద్యా కానుక, బటన్ నొక్కుడుతో ఏదో చేసేస్తున్నామంటూ చెప్పుకొచ్చిన జగన్ ప్రభుత్వం.. అసలు పిల్లలు ఎందుకు ప్రభుత్వ పాఠశాలకు దూరమవుతున్నారనే విషయాన్ని పట్టించుకోలేదు. లెక్కలన్నీ బయటపెడితే డొల్లతనం జనాలకు తెలిసిపోతుందని ప్రభుత్వ బడుల్లో పిల్లల సంఖ్య తదితర వివరాలను పాఠశాల విద్యాశాఖ రహస్య సమాచారంగా మార్పుచేసింది. గతేడాది వరకూ వెబ్‌సైటులో తరగతుల వారీగా విద్యార్థుల సంఖ్య అందుబాటులో ఉంచేవాళ్లు. కానీ ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులు తగ్గుముఖం పట్టడంతో ఆర్భాటాలన్నీ అబద్ధాలని తేలిపోతాయనే భయంతో ఆ వివరాలను తొలగించారు. పిల్లలను సెల్‌ఫోన్లకు సాధ్యమైనంత దూరంగా ఉంచాలని వైద్య, విద్యానిపుణులు సూచిస్తున్నారు. వాటివల్ల పిల్లల జీవితాలపై దుష్ప్రభావం పడుతోందని గగ్గోలు పెడుతున్నారు. పిల్లల మంకుపట్టుకు కరిగిపోయి సెల్‌ఫోన్లు, ట్యాబ్‌లు కొనిస్తున్న తల్లిదండ్రులు తర్వాత తలపోటును తట్టుకోలేకపోతున్నారు. ఆ అవస్థకు ప్రభుత్వం అందించే ట్యాబ్‌లు జత కలిశాయి. దీంతో అటు ఉపాధ్యాయులకు, ఇటు తల్లిదండ్రులకు పిల్లలను కాపాడుకోవడం కత్తిమీద సాములా మారింది. ట్యాబ్‌లలో ఎంతసేపు విద్యార్థులు కంటెంట్ చూస్తున్నారు. ఏమి చదివి, ఏమి అవగాహన చేసుకుంటున్నారనే విషయాలను గమనించడం, ట్యాబ్‌లను జాగ్రత్తగా చూడడం, పాడైతే బాగుచేయించడం ఉపాధ్యాయులకు పెద్ద పనైపోయింది.

ఉపాధ్యాయులకు పనికిమించిన భారం

2022లో ఇచ్చిన ట్యాబ్‌లతోనే పిల్లలను గమనిస్తూ పెడదోవ పడుతుంటే వారించడం ఉపాధ్యాయులకు పనికి మించిన భారమైంది. ఆ ట్యాబ్‌లో ముందుగా పొందుపర్చిన కంటెంట్ మినహా ఇతరత్రా యాప్‌లు పనిచేయకుండా జాగ్రత్తలు తీసుకున్నామని ప్రభుత్వం చెప్పింది. కానీ ఆ ట్యాబ్‌లను యూట్యూబ్, వాట్సాప్ వంటి యాప్‌లను పిల్లలు యథేచ్ఛగా వాడుకున్నారు. కొందరు పిల్లలు అదుపు తప్పారు కూడా. ఓ పాఠశాలలో ఓ విద్యార్థి అదే పాఠశాలలో చదువుతున్న విద్యార్థినికి అశ్లీల దృశ్యాలను పంపించగా తల్లిదండ్రులు పెద్ద దుమారమే రేపారు. దీంతో విద్యార్థులకు, వారి తల్లిదండ్రులకు సర్దిచెప్పడానికి ఉపాధ్యాయుల తల ప్రాణం తోకకు వచ్చింది. చాలామంది విద్యార్థులు స్కూల్‌లో ఎలావున్నా ఇంటికెళ్లాక వారి ఇష్టానుసారం ట్యాబ్‌లను వాడడంతో ఉపాధ్యాయులు చాలా సమస్యలను ఎదుర్కొన్నారు. అయితే 2023లో ఇచ్చే ట్యాబ్‌లలో సిలబస్‌కి సంబంధించిన కంటెంట్‌తో ఐదు యాప్‌లు మాత్రమే ఉంటాయని 'అంతకు మించి' చూడడం సాధ్యం కాదని చెప్పారు. కానీ ఓ విద్యార్థి ఆ మాటలు అంత వాస్తవాలు కాదని తేల్చాడు. ఈ ట్యాబ్‌లలో స్నాప్‌షాట్ వంటి యాప్ ఉందని, దానిద్వారా యూట్యూబ్, ఇన్‌స్టాగ్రామ్ వంటి వాటిలోకి సులభంగా వెళ్లొచ్చని ఉపాధ్యాయుడికి చేసి చూపించాడు. దీంతో ట్యాబ్‌లు, ఫ్లాట్ ప్యానల్స్ వల్ల పిల్లల అభ్యసన సామర్థ్యం మెరుగుపడడం మాటెలావున్నా అయోమయం, గందరగోళానికి గురిచేసింది. గతంలో క్లాస్‌లోకి ఉపాధ్యాయుడు వచ్చి సుమారు 45 నిమిషాలపాటు సాగే పీరియడ్‌లో బ్లాక్‌బోర్డుపై రాస్తూ పాఠాలు బోధించేవారు. పిల్లల సందేహాలను అక్కడికక్కడే విశ్లేషణ, ఉదాహరణలతో నివృత్తి చేసేవారు. నోట్‌బుక్స్, వర్క్‌బుక్స్ పరిశీలించేవారు. కానీ ఈ ప్రభుత్వం వచ్చాక అంతా గజిబిజిగా మారిపోయింది. ఉపాధ్యాయులకు అసలు బోధనా సమయమే ఉండకపోగా.. ఏమి బుర్రకెక్కుతుందో కూడా తెలియని పరిస్థితుల్లోకి విద్యార్థి జారుకున్నాడు. బోధనా సమయం దొరికితే ఉపాధ్యాయులు సంబరపడే దుస్థితికి ప్రభుత్వ పాఠశాలలను వైసీపీ పాలకులు తీసుకొచ్చారు. ఉదయం పాఠశాలకు వచ్చిన దగ్గర నుంచీ 30కిపైగా రిజిస్టర్లు, 25కిపైగా యాప్‌లలో సమాచారం నిక్షిప్తం చేయడం, టాయిలెట్లతోసహా ఫొటోలు అప్‌లోడ్ చేయడంతోనే సమయం సరిపోయేది. వాటికితోడు మీటింగులు మిగతా సమయాన్ని తినేస్తుండేవి. ఇలా ఉపాధ్యాయులు నానాతంటాలూ పడుతుంటే.. ఈ ట్యాబ్‌ల గోల వారిని తీవ్ర మానసిక ఒత్తిడికి గురిచేసింది. విద్యార్థికి పాఠాలు బోధించిన తర్వాత.. నోట్‌బుక్‌లు, వర్క్‌బుక్‌లు చెక్‌చేసి ఆపై మళ్లీ ట్యాబ్‌లలో వాళ్లు ఏమి చేశారు, చేస్తున్నారు, చూస్తున్నారు అనే విషయాలు గమనించి, పరిశీలించడానికి సమయం దొరక్క ఉపాధ్యాయులు ఇబ్బందిపడ్డారు. అసలు విద్యార్థికి అభ్యసన సామర్థ్యం ఎంత పెరిగిందనే విషయం వదిలేసి.. ట్యాబ్‌ను రోజూ చూడాలని ఒత్తిడి చేయడం మరింత ఆందోళనకు దారితీసింది. ఇక ట్యాబ్‌లు, ఫ్లాట్‌ప్యానల్స్‌కి ఏపీ ఫైబర్ నెట్ ద్వారా నెట్ సదుపాయం కల్పించారు. అయితే సరిగా నెట్ పనిచేయకపోవడంతో చాలాచోట్ల ప్రధానోపాధ్యాయులు వారి సొంత డబ్బులతో లేదా ఉపాధ్యాయులంతా తలాకొంత డబ్బులు వేసుకొని ఎయిర్‌టెల్, జియో, ఐడియా వైఫై ఏర్పాటు చేసుకున్నారు. నెట్ సమస్య వస్తే ఏపీ ఫైబర్‌నెట్ వాళ్లు ఆలస్యంగా స్పందిస్తున్నారని, ఆ సమయంలో విద్యార్థులకు బోధించడం ఇబ్బందిగా ఉండేది. పైగా నెట్ వేగం నెమ్మదిగా ఉండడంతో బఫరింగ్‌కి ఎక్కువ సమయం పట్టేది. ఇక విద్యార్థి బడి నుంచి ఇంటికెళ్లాక ట్యాబ్‌లకు వారి సొంత మార్గంలో(హాట్‌స్పాట్ తదితర) నెట్ ఏర్పాటు చేసుకోవాల్సి ఉంటుంది. ఇలా ట్యాబ్‌లకు పిల్లలు అతుక్కుపోవడం కొత్త సమస్యగా మారింది.



ట్యాబ్‌లతో సందడి.. విద్యార్థుల సామర్థ్యం పెంచే విద్యాబోధన కరువు

నిధులు ఇవ్వకుండా నాడు-నేడు పనులెలా..

నాడు-నేడు అంటూ వందల కోట్ల రూపాయల ప్రజాధనంతో పాఠశాలల మరమ్మతు పనులను చేపట్టారు. ఈ పనులు అంతం కాదిది, ఆరంభం అనే చందంగా కొనసా...గుతున్నాయి. రెండో దశ 2021 ఆగస్టు 16న మొదలు పెట్టారు. కానీ చాలా పాఠశాలల్లో కిటికీలు కూడా అమర్చలేని దుస్థితిలో పనులు కొట్టుమిట్టాడుతున్నాయి. ఇలా అస్తవ్యస్త పనులు లేదా మధ్యస్తంగా నిలిచిపోయిన నిర్మాణాల వద్ద మెటీరియల్ అడ్డంగా ఉండడంతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. పాఠశాలలు మొదలైన కొద్ది రోజులకే వర్షాకాలం మొదలవుతుంది. దాంతో ప్రతి ఏడాదీ విద్యార్థులు నరకయాతన పడుతున్నారు. ఈ ఏడాది జూన్ 12 నుంచి పాఠశాలలను పునఃప్రారంభిస్తారు. కానీ ఆ రోజుకూ పనులు పూర్తయ్యే తీరు కానరావడం లేదు. ప్రహరీ, ఎలక్ట్రికల్, ఫ్లోరింగ్ ఇలా చాలా పనులు పూర్తి కాలేదు. నాడు-నేడు పనుల విషయంలో అధికారులు తీవ్రంగా మండిపడుతున్నారు. మెటీరియల్ అంతా సెంట్రల్ ఆఫీసు నుంచే సమకూర్చుకోవాల్సి ఉంటుంది. ఆయా పాఠశాలల నుంచి ఇండెంట్ పెడితే మెటీరియల్ వస్తుంది. కానీ మెటీరియల్ పంపించకుండా పనులు పూర్తి కావాలంటూ స్థానిక అధికారులపై ఉన్నతాధికారులు ఒత్తిడి తీసుకొస్తుండడం చోద్యంగా ఉందంటున్నారు. ప్రభుత్వ కక్ర పెత్తనానికి ఇదే ఉదాహరణగా చూపుతున్నారు. చాలాచోట్ల కాంట్రాక్టర్లకు బిల్లులు చెల్లించకపోవడంతో నిర్మాణ పనులు నిలిచిపోయాయి.

చివరకు సాధించిందేమిటో..

వైసీపీ పాలకులు ఆర్భాటాలకు నిధులు ఖర్చు చేశారని విద్యాశాఖ ప్రిన్సిపల్ కార్యదర్శి ప్రవీణ్ మాటలతో స్పష్టమవుతోంది. ఆన్‌లైన్ విధానంలో నిర్వహించి 'ఫ్రమ్ ద డెస్క్ ఆఫ్ ది ప్రిన్సిపల్ సెక్రటరీ' కార్యక్రమంలో ప్రవీణ్‌ప్రకాశ్ సోమవారం మాట్లాడుతూ.. పదో తరగతిలో ప్రైవేటు విద్యార్థులు సగటున 479 మార్కులు సాధిస్తే ప్రభుత్వ విద్యార్థులు 358 మార్కులే సాధించారు. యావరేజ్‌గా ఉండే ప్రభుత్వ పాఠశాలల్లోని విద్యార్థులు సగటున 371 మార్కులు మాత్రమే సాధిస్తే ప్రైవేటులో 499 వచ్చాయి. బాగా చదువుకొనే విద్యార్థుల విషయానికొస్తే ప్రభుత్వ బడుల్లో 385 మార్కులు మాత్రమే రాగా.. ప్రైవేటులో ఏకంగా 554 మార్కులు సాధించారని ప్రవీణ్ వెల్లడించారు. అయితే జగన్ ప్రభుత్వం ఐదేళ్లలో చేసిన హంగామా విద్యార్థుల అభ్యసన సామర్థ్యాన్ని ఏ మాత్రమూ పెంచలేకపోయిందనే నిజాన్ని దాచేసి ఇళ్లలో అకడమిక్ వాతావరణం ఉండడం లేదని కొత్త వాదనను తెరపైకి తీసుకురావడం గమనార్హం. ఈ విధంగా తల్లిదండ్రులపైకి నెపాన్ని నెట్టేసే ప్రయత్నం చేస్తున్నారు. అన్నట్టు ఇంటర్మీడియట్ విద్యార్థులకు వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచీ ఉచిత పాఠ్యపుస్తకాలను ఇవ్వడం లేదు. పాత విద్యార్థుల పుస్తకాలను జాగ్రత్త చేసి కొత్త విద్యార్థులకు అందజేయడం, వారు కళాశాలలోనే చదువుకొని ఆ పుస్తకాలను అక్కడే వదిలివెళ్లాల్సిన దౌర్భల్యాన్ని జగన్ తీసుకొచ్చారు. ఐదేళ్లలో టీచర్ల భర్తీని మరిచిపోవడాన్ని రహస్యంగా ఉంచారు. మెగా డీఎస్సీ పేరుతో ఆశపెట్టి, చివరకు ఉపాధ్యాయ పోస్టుల భర్తీని చేయకపోవడం వల్ల నిరుద్యోగులు తీవ్రంగా నష్టపోయారు.



అంత్యక్రియలు నిర్వహిస్తున్న కృష్ణబాబు కుమార్తె, ఆయన సోదరుడు అచ్చిబాబు తదితరులు

అశ్రునయనాలతో కృష్ణబాబుకు వీడ్కోలు

- స్వగ్రామం దొమ్మేరులో అంత్యక్రియలు
- తెలుగు రాష్ట్రాల నుంచి తరలివచ్చిన మిత్రులు, మంత్రులు, నేతలు
- తెలంగాణ మంత్రి తుమ్మల, ఏపీ మంత్రి వనితతోపాటు ఆనం, అయ్యన్న, నన్నపనేని రాజకుమారి, వడ్డే శోభనాద్రీశ్వరరావు తదితరుల రాక
- ఆయన లేనిలోటు తీరనిదంటూ ప్రముఖుల నివాళులు

- 7లో







పుష్కరఘాట్ వద్ద పోలీసులు, కేంద్ర బలగాలు, ఫైర్ సర్వీసు సిబ్బంది మాక్ డ్రిల్ దృశ్యాలు

పోలీసుల మాక్ డ్రిల్

ప్రతి క్షణం అప్రమత్తంగా ఉన్నాం

శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే జైలుకే: ఎస్పీ జగదీశ్

రాజమహేంద్రవరం, మే 22(ఆంధ్రజ్యోతి): జిల్లాలో భద్రతాపరంగా ప్రతిక్షణం అప్రమత్తంగా ఉన్నామని, శాంతిభద్రతలకు విఘాతం కలిగించే వ్యక్తులు జైలుకు వెళ్లక తప్పదని ఎస్పీ జగదీశ్ హెచ్చరించారు. ఎన్నికల కౌంటింగ్ నేపథ్యంలో అడిషనల్ ఎస్పీలు ఎస్ఆర్ రాజశేఖర్‌రాజు, ఎల్.చెంచిరెడ్డి, డీఎస్పీ అంబికాప్రసాద్ పర్యవేక్షణలో పుష్కరఘాట్ వద్ద పోలీసులు, కేంద్ర సాయుధ బలగాలు, ఫైర్ సర్వీసు సిబ్బంది మాక్ డ్రిల్ నిర్వహించారు. అకస్మాత్తుగా ఏదైనా అవాంఛనీయ సంఘటన జరగడం, హింస చెలరేగడం వంటి సందర్భాల్లో తీసుకొనే చర్యలను ప్రదర్శించారు. గుంపులను చెదరగొట్టడం, సాధారణ ప్రజానీకానికి ఎలాంటి ఇబ్బంది కలగకుండా చర్యలు తీసుకోవడం, పరిస్థితిని అదుపులోకి తీసుకురావడానికి మేజిస్ట్రేటు అనుమతితో టియర్ గ్యాస్, ప్లాస్టిక్ బుల్లెట్లు ప్రయోగించడం, సిబ్బంది తమను తాము రక్షించుకుంటూ లాఠీచార్జి చేయడం, ఫైర్ ఇంజన్లను ఉపయోగించడం, క్షతగాత్రులను ఆస్పత్రికి తరలింపు, ఫైరింగ్ ఎలాంటి పరిస్థితుల్లో చేస్తారనే వాటిని డెమో ద్వారా చూపించి ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ విధ్వంసాలకు ప్రయత్నించే అల్లరి మూకలను అణచివేయడానికి, అత్యవసర సమయంలో పరిస్థితులను అదుపులోకి తీసుకురావడానికి ప్రత్యేకటీంలకు అవసరమైన తర్ఫీదునిచ్చి విధులు అప్పగించామన్నారు. అసాంఘిక వ్యక్తుల కదలికలు, అనుమానాస్పద ప్రదేశాలపై ప్రత్యేక నిఘా పెట్టామన్నారు. ప్రశాంత వాతావరణంలో కౌంటింగ్ పూర్తయ్యేలా, తర్వాత కూడా హింస చెలరేగకుండా చర్యలు తీసుకున్నామన్నారు. ఏదైనా అవాంఛనీయ ఘటన జరిగినా అక్కడ ఉన్న ప్రజలు సంయమనం పాటించాలన్నారు. ఘటన మితిమీరే విధంగా ఎవరు ప్రయత్నించినా, రెచ్చగొట్టే విధంగా ప్రవర్తించినా నేరం కిందకే వస్తుందన్నారు. అలాంటి వాళ్లు కఠిన చర్యలు ఎదుర్కోక తప్పదన్నారు. ఎన్నికల కేసుల్లో నమోదైతే జీవితం పాడయినట్లేనని, అందువల్ల యువత గొడవలు, అల్లర్లకు దూరంగా ఉండాలని అడిషనల్ ఎస్పీలు రాజశేఖర్‌రాజు, చెంచిరెడ్డి, డీఎస్పీ అంబికాప్రసాద్ పేర్కొన్నారు. తల్లిదండ్రులు లేదా సంరక్షకులూ తమ ఇంట్లోని యువతను గమనిస్తూ ఉండాలన్నారు. ఏదైనా ఇబ్బందికర పరిస్థితులకు కారణమవుతారని అనుమానం కలిగితే పోలీసులకు సమాచారం అందించాలన్నారు. అవసరమైతే వివరాలు గోప్యంగా ఉంచుతామన్నారు. కార్యక్రమంలో శసస్త్ర సీమాబల్ (ఎస్ఎస్‌బీ) అసిస్టెంట్ కమాండెంట్ గజేంద్ర, డీఎస్పీలు, సీఐలు పాల్గొన్నారు.




మాక్ డ్రిల్‌లో భాగంగా క్షతగాత్రులను తరలిస్తున్న రక్షక బృందాలు

రేపటి నుంచి పదో తరగతి, ఇంటర్ సప్లిమెంటరీ, డీఈఈ సెట్ పరీక్షలు

రాజమహేంద్రవరం, మే22(ఆంధ్రజ్యోతి): ఈనెల 24వ తేదీ శుక్రవారం నుంచి నిర్వహించనున్న పదో తరగతి, ఇంటర్మీడియట్ సప్లిమెంటరీ, డీఈఈసెట్ పరీక్షలకు అన్ని ఏర్పాట్లు పూర్తిచేశామని డీఆర్‌వో జి.నరసింహులు తెలిపారు. జూన్ 1 వరకూ ఇంటర్ సప్లిమెంటరీ పరీక్షలు జరుగుతాయన్నారు. ఈ మేరకు విద్య, రెవెన్యూ, పోలీస్, విద్యుత్, వైద్యారోగ్య, మునిసిపల్, ఆర్టీసీ, పోస్టల్ తదితర శాఖల అధికారులతో కలెక్టరేట్‌లో బుధవారం ఆయన సమీక్ష చేశారు. అన్ని శాఖలూ పూర్తి సమన్వయంతో పనిచేయాలని డీఆర్వో ఆదేశించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డీఈఈసెట్ పరీక్ష రాజీవ్‌గాంధీ గ్రూప్ ఆఫ్ ఇనిస్టిట్యూషన్స్ కళాశాలలో ఉదయం 10 గంటల నుంచి 12.30 గంటల వరకూ జరుగుతుందన్నారు. 539 మంది అభ్యర్థులు హాజరు కానున్నారని పేర్కొన్నారు. 3వ తేదీ వరకూ నిర్వహించే పదో తరగతి సప్లిమెంటరీ పరీక్షలకు 44 కేంద్రాల్లో 9,230 మంది విద్యార్థులు హాజరవుతారని చెప్పారు. పరీక్షలు ఉదయం 9.30గంటల నుంచి మధ్యాహ్నం 12.45 గంటల వరకూ నిర్వహిస్తారన్నారు. ఇంటర్ సప్లిమెంటరీ పరీక్షలకు జిల్లాలోని ఐదు కేంద్రాల్లో 1,135 మంది విద్యార్థులు హాజరు కావాల్సి ఉందన్నారు. విద్యార్థులు హాల్ టికెట్, గుర్తింపుకార్డుతో పరీక్షకు గంట ముందు హాజరుకావాలన్నారు. పరీక్షా కేంద్రాల్లోకి ఎలాంటి ఎలక్ట్రానిక్ పరికరాలకు అనుమతి ఉండదన్నారు. వేసవి దృష్ట్యా పరీక్షా కేంద్రాల్లో తాగునీటితోపాటు పూర్తి మౌలిక సదుపాయాలు కల్పించామన్నారు. ఓపెన్ స్కూల్ విద్యార్థులకు పదో తరగతి, ఇంటర్ సప్లిమెంటరీ పరీక్షలు జూన్ 1 నుంచి 8 వరకూ జరుగుతాయని డీఈవో కె.వాసుదేవరావు పేర్కొన్నారు. కార్యక్రమంలో ఆర్ఐవో నరసింహులు తదితరులు పాల్గొన్నారు. కాగా పదో తరగతి సప్లిమెంటరీ టైం టేబుల్ ప్రకారం 24న తెలుగు, 25న హిందీ, 27న ఇంగ్లీష్, 28న లెక్కలు, 29న ఫిజికల్ సైన్సు, 30న బయోలాజికల్ సైన్సు, 31న సోషల్, 1న ఏఎస్ఎస్‌సీ పేపర్-1, 3న ఓఎస్ఎస్‌సీ పేపర్-2 ఉంటుంది. ఉదయం 9.30గంటల తర్వాత పరీక్షా కేంద్రంలోకి విద్యార్థులకు అనుమతి ఉండదు. హాల్‌టికెట్‌ని bse.ap.gov.in వెబ్‌సైటు నుంచి డౌన్‌లోడ్ చేసుకోవచ్చు.





వేమగిరి - కాకినాడ కెనాల్‌లో అనపర్తి వద్ద గుర్రపు డెక్కతో నిండిన ఎర్రకాలువ దృశ్యాలు

కాలువలు ఇలా.. సాగు సాగేదెలా?

- వేసవి పూర్తికావస్తున్నా కానరాని పంట కాలువల ఆధునికీకరణ
- గుర్రపు డెక్కతో నిండిన వేమగిరి - కాకినాడ కాలువ
- తొలకరికి కూడా డెల్టా రైతులు సాగునీటికి కటకట
- ఆక్రమణలు తొలగించి మరమ్మతులు చేపడితేనే నీటి పారుదల మెరుగు

అనపర్తి, మే 22: గోదావరి నదిపై కాటన్ మహాశయుడు ఆనకట్టను నిర్మించి లక్షలాది ఎకరాలకు సాగునీరు అందించి డెల్టా ప్రజలకు దైవంగా నిలిచారు. ఆయన ఆశయాలకు తూట్లు పొడుస్తూ పంట కాలువలను పరిరక్షించాల్సిన పాలకులు అటువైపు కన్నెత్తి చూడకపోవడంతో డెల్టా రైతులు సాగునీటి కోసం కటకటలాడాల్సిన పరిస్థితులు ఏర్పడుతున్నాయి. ముఖ్యంగా వేమగిరి- కాకినాడ ప్రధాన కాలువైన ఎర్రకాలువ దశాబ్దం పైబడి ఆధునికీకరణకు నోచుకోకపోవడంతో తొలకరి పంటకు కూడా నీరందని పరిస్థితి ఏర్పడింది. గత ఏడాది వర్షాలు సంమృద్ధిగా ఉన్నప్పటికీ సాగునీరు సాగే పరిస్థితి లేక పంట పొలాలు బీటలు వారిన పరిస్థితి ఏర్పడింది. మండు వేసవిలో సైతం ఈ కాలువ తూటుకాడతో పచ్చదనంతో నిండుగా ఉందంటే పరిస్థితిని అర్థంచేసుకోవచ్చు. కాలువ ఆధునికీకరించకపోగా కలుషితమవుతున్న కాలువను, ఆక్రమణలకు గురవుతున్న కాలువ గట్లను కూడా పాలకులు కాపాడలేకపోవడం పరిస్థితికి అద్దం పడుతుంది. ప్రధాన కాలువ పరిస్థితి ఇలా ఉంటే పిల్ల కాలువల పరిస్థితి మరీ అధ్వానంగా మారింది. రైతులు చందాలు వేసుకుని ప్రతిఏటా పూడిక తీయించకపోతే పంటలు చేతికి అందే పరిస్థితి లేకుండాపోయింది. ద్వారపూడి నుంచి బిక్కవోలు వరకు కాలువ పొడవునా తూటుకాడ పెరిగిపోవడంతో కాలువలకు నీరు వదలిపెట్టినా నీరు అందే పరిస్థితి ఉండదని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కాలువలో పెరుగుతున్న తూటుకాడకు తోడుగా కాలువ గట్ల వెంబడి ఆక్రమణదారులు ఏర్పాటుచేసుకున్న దుకాణాల వ్యర్థాలతో కాలువలు పూర్తిగా మూసుకుపోతున్నాయి. అనపర్తి ప్రాంతంలోనే ఎర్రకాలువ గట్టుపై వందకుపైగా ఆక్రమణలు ఉండడమే దీనికి ఉదాహరణగా నిలుస్తుంది. అంతేకాకుండా చిరు వ్యాపారులు ఖాళీ కొబ్బరిబొండాలు, ముంజులు తీసిన తాటి వ్యర్థాలు రాత్రి సమయంలో కాలువలో వేయడం, అంతేకాకుండా చికెన్ దుకాణాల నుంచి వచ్చిన వ్యర్థాలను సైతం కాలువలో వేయడంతో కాలువ కలుషితంగా మారుతోందని పలువురు ఆవేదన వ్యక్తంచేస్తున్నారు. కాలువల ఆధునికీకరణ పనుల మాట వైసీపీ ప్రభుత్వం ఎప్పుడో గాలికి వదిలేసింది. కనీసం కాలువలు వదిలిపెట్టేందుకు సమయం ఉన్నందున ఉపాధి హామీ పథకం ద్వారానైనా కాలువలో పేరుకుపోయిన గుర్రపు డెక్కను తొలగించే ఏర్పాటుచేయాలని.. లేకుంటే సాగునీరు అందక పంట పొలాలు ఎండిపోవడం ఖాయమని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తొలకరి పంట సాగు సమయంలోనే నీటి కోసం పాట్లు పడాల్సిన దుస్థితి కూడా ఎదురవుతోందని, ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి ఉపాధి హామీ పథకం ద్వారా గుర్రపు డెక్కను తొలగించి సాగుకు మార్గం సుగమం చేయాలని రైతులు ముక్తకంఠంతో కోరుతున్నారు.

కోనసీమలో పరిఢవిల్లిన బౌద్ధం



ఆదుర్రు బౌద్ధ స్థూపం

మానవునిగా జన్మించి భగవంతునిగా ఎదిగిన వారిలో బుద్ధ భగవానుడు ఒకరు. తథాగతుడు చూపిన మార్గమే నేడు బౌద్ధ ధర్మంగా విశ్వవ్యాప్తమైంది. మహోన్నతమైన బౌద్ధ ధర్మం ఏనాడో కోనసీమ జిల్లాలో పరిఢవిల్లింది. జిల్లాలో పలుచోట్ల బౌద్ధ ధర్మ ప్రచార అవశేషాలు నేటికీ లభ్యమవుతున్నాయి. బౌద్ధ ధర్మ ప్రచారంలో భాగంగా నిర్మించిన బౌద్ధ చైత్యాలకు ప్రత్యేక స్థానం ఉంది. దేశంలో అత్యంత ప్రతిష్ఠాత్మకమైన బౌద్ధ చైత్యాలు సారనాథ్, అమరావతిలతో పాటు ఆదుర్రులో మాత్రమే ఉన్నాయి. 1930వ దశకంలో బ్రిటిష్ పాలకులు మద్రాసులోని ఆర్కియాలజీ డిపార్టుమెంటు సహకారంతో చేపట్టిన పరిశోధనల్లో ఆదుర్రు బౌద్ధ క్షేత్రం బయటపడింది. ఈ బౌద్ధ చైత్యాన్ని అశోక చక్రవర్తి కుమార్తె సంఘమిత్ర ధర్మ ప్రచారంలో భాగంగా నిర్మించినట్టు చారిత్రక ఆధారాలున్నాయి. **అమలాపురం టౌన్, మే 22:**



పురాణ ప్రసిద్ధినొందిన ద్రాక్షారామం కూడా బౌద్ధ ఆరామమేనని బుద్ధిస్టుల నమ్మకం. అదే విధంగా సామర్లకోటలోని భీమేశ్వరాలయంలో బుద్ధుని ప్రతిమలను ఇందుకు నిదర్శనంగా చెప్తారు. బౌద్ధ ఆరామాలతో పాటు స్థూపాల కింద బుద్ధుని కాలం నాటి అవశేషాలు ఉంటాయని వారి ప్రగాఢ నమ్మకం. అశోక చక్రవర్తి దేశవ్యాప్తంగా 84వేల స్థూపాలను నిర్మించారు. వీటన్నింటిలో బుద్ధుని ధాతువులు ఉంటాయి.

దుఃఖానికి మూలం కోరిక

దుఃఖానికి ఎన్నో కారణాలు ఉండవచ్చు. కానీ మూల కారణం మాత్రం కోరిక అని బుద్ధుడు చెబుతాడు. దుఃఖ నివారణకు ఎనిమిది మార్గాలను ఆయన సూచించారు. పున్నమి చంద్రునితో బౌద్ధ ధర్మం ఎంతో ముడిపడి ఉంది. ఇక వైశాఖ పౌర్ణమికి గౌతమ బుద్ధునితో విడదీయరాని సంబంధం ఉంది. ప్రపంచ చరిత్రలో అపూర్వ సంఘటనలుగా అవి నిలిచాయి. వైశాఖ పౌర్ణమి రోజున లుంబినీ వనంలో సిద్ధార్థుడుగా గౌతముడు జన్మించాడు. వైశాఖ పౌర్ణమి రోజునే ఇల్లు విడిచి ఉరువేల అటవీ ప్రాంతానికి చేరుకుని రావి చెట్టు (బోధి వృక్షం) కింద జ్ఞానోదయం పొంది గౌతమ బుద్ధుడయ్యాడు. మరలా వైశాఖ పౌర్ణమి రోజునే కుశినగర్‌లో బుద్ధుడు మహాపరినిర్యాణము చెందారు. బుద్ధుని జీవితంలోని ప్రధాన ఘట్టాలన్నీ వైశాఖ పౌర్ణమి రోజునే జరగడం చరిత్రలోనే అపూర్వ సంఘటనగా నిలిచింది.

పునర్జన్మను అంగీకరించని బౌద్ధం



బౌద్ధం పునర్జన్మను అంగీకరించదు. ఆత్మవాదానికి పూర్తిగా వ్యతిరేకం. ఎందుకంటే ఆత్మవాదంతోనే కుల వ్యవస్థకు బలం వచ్చింది. బుద్ధుని అనాత్మవాదం ఆత్మలేదని చెబుతుంది. బౌద్ధ ధర్మంలో పాప పుణ్యాలున్నాయి. మంచి పనులు, చెడు పనులు ఉన్నాయి. అయితే ఆయా పనుల ఫలితాన్ని ఈ జన్మలోనే అనుభవించక తప్పదని చెబుతుంది. బౌద్ధం ప్రధానంగా మానవీయత గురించి క్రీస్తుకు పూర్వమే చెప్పింది.

డీబీ లోక్, త్రిరత్న బుద్ధవిహార్ సెక్రటరీ జనరల్

నేడు బుద్ధ జయంతి వేడుకలు

అమలాపురం త్రిరత్న బుద్ధవిహార్‌లో గురువారం బుద్ధ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేశారు. ది బుద్ధిస్ట్ సొసైటీ ఆఫ్ ఇండియా, త్రిరత్న బుద్ధ విహార్ సంయుక్త ఆధ్వర్యంలో ఈ వేడుకలు జరుగుతాయి. ఉదయం బౌద్ధ భిక్షువులచే పూజా కార్యక్రమాలతో ప్రారంభించి బుద్ధ భగవానుని ప్రతిమ, పంచశీల జెండాలతో ప్రత్యేక వాహనంపై ఊరేగింపు నిర్వహిస్తారు. బీఎస్ఐ రాష్ట్ర, జిల్లా ప్రతినిధులతో పాటు కలెక్టర్‌హిమాన్షు శుక్లా, బుద్ధ విహార్ వ్యవస్థాపకుడు గొల్లపల్లి సూర్యారావు పాల్గొంటారని అధ్యక్షుడు నాగాబత్తుల ప్రసాదరావు తెలిపారు.

ఘనంగా నృసింహ జయంతి



పూర్ణాహుతి నిర్వహిస్తున్న అర్చకులు

అంతర్వేది, మే 22: అంతర్వేదిలో కొలువై ఉన్న శ్రీలక్ష్మీనరసింహ స్వామి ఆలయంలో బుధవారం నృసింహ జయంత్యుత్సవాలు వైభవంగా జరిగాయి. ఉదయం 5 గంటలకు స్వామివారికి పంచామృతాలతో అభిషేకాలు నిర్వహించారు. 8 గంటలకు నక్షత్ర మాలదీక్షా ధారులతో ప్రత్యేక అభిషేకాలు నిర్వహించారు. తొలుత విష్వక్సేన పూజ, పుణ్యాహవచనం, అగ్నిప్రతిష్ఠాపన, మహాశాంతి హోమం, పూర్ణాహుతి నిర్వహించారు. ఉభయ గోదావరి జిల్లాలతో పాటు కృష్ణా జిల్లా నుంచి వచ్చిన భక్తులు ఇరుముళ్లు సమర్పించి పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. స్వామివారి జన్మ నక్షత్రం స్వాతిని పురస్కరించుకుని 27 రోజుల పాటు భక్తి శ్రద్ధలతో దీక్ష నిర్వహించిన భక్తులు బుధవారం స్వామివారి సన్నిధిలో జరిగిన ఇరుముడి కార్యక్రమంలో పాల్గొని స్వామివారికి విశేష పూజలు చేశారు. ఆలయ ప్రధానార్చకుడు పి.శ్రీనివాసకిరణ్, స్థానాచార్యులు వి.రామరంగాచార్యులు, వేదపండితుడు చింతా వెంకటశాస్త్రి, అర్చకులు జి.రాజేష్ ఆధ్వర్యంలో పూజా కార్యక్రమాలు జరిగాయి. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.

వైభవంగా రథోత్సవం

రథోత్సవంలో పాల్గొన్న చైర్మన్, ఈవో





అధిక సంఖ్యలో భక్తులు తరలిరావడంతో కిక్కిరిసిన అన్నవరం

అన్నవరం, మే 22: సత్యదేవుడి వార్షిక కల్యాణోత్సవాలలో నిర్వహించే గ్రామసేవలలో భాగంగా బుధవారం సాయంత్రం రథోత్సవం కన్నుల పండువగా జరిగింది. సాయంత్రం 5 గంటలకు నవ దంపతులైన సత్యదేవుడు, అనంతలక్ష్మి అమ్మవార్లను రూ.1.20 కోట్లతో తయారు చేయించిన నూతన టేకు రథంపై ఆసీనులు గావించారు. చైర్మన్ ఐ.వి రోహిత్, ఈవో రామచంద్రమోహన్ రథోత్సవం ప్రారంభించారు. నూతన రథానికి కుంభం పోసి ముందుకు కదిలించారు. తొలిపావంచా వద్ద నుంచి ప్రారంభమైన రథోత్సవం మంగళవాయిద్యాలు, పండితుల మంత్రోచ్చరణల నడుమ ఆంధ్రాబ్యాంక్ వరకు వెళ్లి అక్కడనుంచి సత్యదేవుడి కొండపైకి వెళ్లే టోల్‌గేట్ వరకు కొనసాగి తిరిగి పంపాసత్రం వద్ద ముగిసింది. ఆలయ అధికారులు తొలిసారిగా పెద్దరథంతో ఉత్సవాన్ని చేపట్టడంతో అశేష భక్తజనంతో అన్నవరం మెయిన్‌రోడ్డు జన సందోహాన్ని తలపించింది. దేవస్థానం ఉద్యోగులు యావన్మంది ఈ రథోత్సవంలో పాల్గొనాలని ఈవో సర్క్యులర్ జారీ చేయడంతో ప్రతిఒక్క ఉద్యోగి హాజరయ్యారు. టీడీపీ నాయకుడు రఘురామకృష్ణంరాజు దంపతులు రథోత్సవంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన పలు సాంస్కృతిక కార్యక్రమాలు విశేషంగా ఆకట్టుకున్నాయి. 3500 కిలోల బరువుతో సుమారు 35 అడుగులు పొడవున్న ఈ రథసేవ తొలిసారి ప్రారంభించడంతో ఎటువంటి అవాంతరాలు జరగకుండా నిష్ణాతులైన మత్స్యకారులతో రథం లాగించారు. ఈవో రామచంద్రమోహన్ మైక్ ద్వారా సూచనలిస్తూ కార్యక్రమం కొనసాగించారు. వాహనాలను బైపాస్ మీదుగా మళ్లించారు. పెద్దాపురం డీఎస్పీ లతాకుమారి పర్యవేక్షణలో సుమారు 100 మంది పోలీసులు తగు జాగ్రత్తలతో బందోబస్తు నిర్వహించారు. అంతకు ముందు రథాన్ని తయారు చేసిన శిల్పులను ఈవో, చైర్మన్ రోహిత్ సన్మానించారు.

పూజలు నిర్వహిస్తున్న పండితులు



నయనానందకరం
సత్యదేవుడి వనవిహారం




అన్నవరం, మే 22: సత్యదేవుడి వార్షిక దివ్య కల్యాణోత్సవాలలో భాగంగా బుధవారం వన విహార మహోత్సవం నయనానందకరంగా జరిగింది. వివాహ బడలికలో ఉన్న నవ దంపతులు సేదతీరేందుకు ప్రతీకగా ఈ వేడుకను నిర్వహిస్తారు. నవ దంపతులైన సత్యదేవుడు, అనంతలక్ష్మి అమ్మవార్లను కొండపై నుంచి పల్లకిలో మేళతాళాలు, మంగళవాయిద్యాలు, పండితుల వేదమంత్రోచ్చరణల నడుమ కొండదిగువన ఉన్న ఉద్యానవనానికి తీసుకుని వచ్చారు. అక్కడ ప్రత్యేకంగా ఏర్పాటుచేసిన వెండి సింహాసనంపై నవ దంపతులను మరోవేదికపై పెండ్లిపెద్దలైన సీతారాములను ఆసీనులు గావించారు రుత్వికులు గణపతిపూజ, పుణ్యాహవచనం అనంతరం చతుర్వేద పండితుల వేదాశీర్వచనం అనంతరం కొండపైకి తీసుకెళ్లారు. ఈ సందర్భంగా విశేష పదార్థాలను నివేదించి భక్తులకు పంపిణీ చేశారు.

ఏపీఈఏపీ సెట్‌కు 96.72 శాతం మంది హాజరు

నేటితో ముగియనున్న పరీక్షలు

జేఎన్టీయూకే, మే 22: కాకినాడ జిల్లాలోని 5 పరీక్షా కేంద్రాల్లో ఇంజనీరింగ్ విభాగానికి సంబంధించి బుధవారం ఉదయం నిర్వహించిన పరీక్షకు 927 మంది విద్యార్థులు హాజరు కావాల్సి ఉండగా 887 మంది హాజరయ్యారని, 40 మంది గైర్హాజరు కాగా 95.69 శాతం హాజరు శాతం నమోదైనట్లు కన్వీనర్ ప్రొఫెసర్ కె.వెంకటరెడ్డి తెలిపారు. అదే విధంగా మధ్యాహ్నం నిర్వహించిన పరీక్షకు 934 మంది విద్యార్థులు హాజరు కావాల్సి ఉండగా 913 మంది హాజరయ్యారని, 21 మంది గైర్హాజరు కాగా 97.50 శాతం హాజరు శాతం నమోదైందన్నారు. మొత్తం రెండు సెషన్‌లలో 1,861 మంది హాజరు కావాల్సి ఉండగా 1,800 మంది హాజరయ్యారని 61 మంది పరీక్ష రాయలేదని 96.72 శాతం హాజరు నమోదైనట్లు తెలిపారు. అదే విధంగా తూర్పుగోదావరి జిల్లాలో ఇంజనీరింగ్‌లో ప్రవేశాల కోసం రాజమహేంద్రవరం ఐయాన్ డిజిటల్ కేంద్రంలో ఆన్‌లైన్‌లో రెండు సెషన్‌లలో నిర్వహించిన పరీక్షకు 1,434 మంది విద్యార్థులు హాజరు కావాల్సి ఉండగా 1404 మంది హాజరు కాగా మొత్తం 97.91 శాతం హాజరు నమోదైందన్నారు. డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లాలోని భట్లపాలెంలో గల బీవీసీ ఇంజనీరింగ్ కళాశాల కేంద్రంలో రెండు సెషన్లలో బుధవారం నిర్వహించిన ఇంజనీరింగ్ విభాగ పరీక్షకు 690 మంది హాజరు కావాల్సి ఉండగా 671 మంది హాజరు కాగా మొత్తం 97.25 శాతం హాజరు నమోదైనట్లు కన్వీనర్ తెలిపారు. ఏపీఈఏపీసెట్ ఇంజనీరింగ్ విభాగానికి సంబంధించిన ప్రవేశ పరీక్షలు గురువారం ముగియనున్నాయన్నారు.

నిత్యాన్నదాన పథకానికి రూ.10 లక్షల విరాళం



దాతలు రత్నాకరరావు, లక్ష్మీశమంతకమణి

అన్నవరం, మే 22: అన్నవరం దేవస్థానంలో ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్న సత్యదేవా నిత్యాన్నదాన పథకానికి బుధవారం విజయవాడకు చెందిన కేతినేని రత్నాకరరావు, లక్ష్మీశమంతకమణి దంపతులు రూ.10 లక్షలు విరాళంగా సమర్పించారు. ఈ మొత్తాన్ని దాతలు దేవస్థానం నిత్యాన్నదాన అకౌంట్‌కు పంపించినట్లు అధికారులు తెలిపారు. దాతలను ఈవో ఫోన్‌లో అభినందించి వారికి దాతల కోటాలో అందించే సదుపాయాలను త్వరితగతిన పంపించాలని అన్నదానం అధికారులను ఆదేశించారు.

3 గంటల ఆలస్యంగా జన్మభూమి ఎక్స్‌ప్రెస్

సామర్లకోట, మే 22: విశాఖ-సికింద్రాబాద్ మధ్య రాకపోకలు సాగించే జన్మభూమి ఎక్స్‌ప్రెస్ రైలు బుధవారం మూడు గంటల ఆలస్యంగా సామర్లకోట చేరుకోవడంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారు. విశాఖ నుంచి బయలుదేరిన జన్మభూమి రైలు ఏసీ బోగీ లింక్ విడిపోయింది. సాంకేతిక లోపంతో విడిపోయిన ఏసీ బోగీ సమాచారాన్ని పైలట్ ముందుగా గుర్తించి అప్రమత్తం కావడంతో విడిపోయిన రెండు ఏసీ బోగీలను తిరిగి లింక్ తగిలించే పనులు నిర్వహణ దృష్ట్యా సుమారు మూడు గంటల పాటు ఆలస్యం అయ్యింది. దీంతో సామర్లకోటకు జన్మభూమి రైలు మధ్యాహ్నం 12 గంటలకు చేరుకుంది. రైలు రాక కోసం ఎదురుచూసిన ప్రయాణికుల అవస్థలు వర్ణనాతీతంగా మారాయి. ప్రయాణికులకు సరైన సమాచారాన్ని అందజేయకపోవడంతో స్టేషన్లో అందుబాటులో ఉన్న ఆహారాన్ని అధిక ధరలు వెచ్చించి కొనుగోలు చేయాల్సి వచ్చిందని ప్రయాణికుడు ఫణిశేఖర్ ఆరోపించారు.

అశ్రునయనాలతో కృష్ణబాబుకు వీడ్కోలు

స్వగ్రామం దొమ్మేరులో అంత్యక్రియలు



విలపిస్తున్న కృష్ణబాబు సోదరుడు



కుటుంబ సభ్యులను పరామర్శిస్తున్న తెలంగాణ మంత్రి తుమ్మల

కొవ్వూరు, మే 22: బంధుమిత్రులు, కుటుంబ సభ్యుల అశ్రునయనాల మధ్య కొవ్వూరు మాజీ ఎమ్మెల్యే కృష్ణబాబుకు ప్రజానీకం తుది వీడ్కోలు పలికింది. మాజీ ఎమ్మెల్యే, ప్రముఖ పారిశ్రామికవేత్త, దొమ్మేరు జమిందారు పెండ్యాల వెంకట కృష్ణారావు మంగళవారం హైదరాబాద్‌లో అనారోగ్య కారణాలతో కన్నుమూసిన సంగతి తెలిసిందే. కృష్ణబాబు భౌతికకాయాన్ని మంగళవారం రాత్రి పది గంటలకు కొవ్వూరు మండలం దొమ్మేరు స్వగ్రామానికి తీసుకువచ్చారు. అప్పటి నుంచి బుధవారం మధ్యాహ్నం మూడు గంటల వరకు అభిమానులు, కార్యకర్తల సందర్శనార్థం ఉంచారు. తమ స్నేహితుడిని కడసారి చూసుకునేందుకు అటు తెలంగాణ, ఇటు ఆంధ్రా ప్రాంతాల నుంచి నాయకులు పోటెత్తారు. ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా వ్యాప్తంగా అభిమానులు, కార్యకర్తలు, నాయకులు పెద్దఎత్తున తరలివచ్చారు. దీంతో కొవ్వూరు నియోజకవర్గం దొమ్మేరు గ్రామం జనంతో నిండిపోయింది. తెలుగు రాష్ట్రాల నుంచి వచ్చిన కృష్ణబాబు స్నేహితులు, మంత్రులు, ఎమ్మెల్యేలు కృష్ణబాబు భౌతికకాయానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కృష్ణబాబు సోదరులు నరేంద్రనాథ్ చౌదరి, అచ్చిబాబులను పరామర్శించారు. మధ్యాహ్నం మూడు గంటలకు అంతిమయాత్ర ప్రారంభమైంది. దొమ్మేరు గ్రామంలోని రాష్ట్ర రహదారి పక్కన ఉన్న వారి పొలాల్లో కృష్ణబాబు కుమారుడు రవిబాబు దహన సంస్కారాలు నిర్వహించారు. కృష్ణబాబు మృతి వార్త తెలిసిన వెంటనే విచ్చేసిన పలువురు ప్రముఖులు, పార్టీలకతీతంగా దొమ్మేరు విచ్చేసి కృష్ణబాబు సోదరులు ది ఆంధ్రసుగర్స్ లిమిటెడ్ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ పెండ్యాల నరేంద్రనాథ్‌చౌదరి, జాయింట్ మేనేజింగ్ డైరెక్టర్ పెండ్యాల అచ్యుతరామయ్య (అచ్చిబాబు)లతో పాటు కృష్ణబాబు కుటుంబ సభ్యులను కలిసి సంతాపం వ్యక్తం చేశారు. కృష్ణబాబు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించి వారిలో తెలంగాణ వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, రాష్ట్ర హోం మంత్రి తానేటి వనిత, మాజీ మంత్రులు చింతకాయల అయ్యన్నపాత్రుడు, వడ్డే శోభనాద్రీశ్వరరావు, పితాని సత్యనారాయణ, ఆనం రామనారాయణరెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు అరిమిల్లి రాధాకృష్ణ, ముప్పిడి వెంకటేశ్వరరావు, గంటా మురళి, జొన్నకూటి బాబాజీరావు, ఎమ్మెల్యేలు జి.శ్రీనివాసనాయుడు, జక్కంపూడి రాజా, తలారి వెంకట్రావు, జనసేన జిల్లా అధ్యక్షుడు కందుల దుర్గేష్, నన్నపనేని రాజకుమారి, బొళ్ల రాజీవ్, అర్బన్‌బ్యాంకు చైర్మన్ మద్దిపట్ల శివరామకృష్ణ, ద్విసభ్య కమిటీ సభ్యులు కంఠమని రామకృష్ణారావు, జొన్నలగడ్డ సుబ్బరాయచౌదరి, మాజీ జడ్పీ చైర్మన్లు ముళ్లపూడి బాపిరాజు, ఇమ్మణి రాజేశ్వరి, నాయకులు ఆళ్ల హరిబాబు, కోడూరి శివరామకృష్ణ, సూరపనేని చిన్ని సూర్యదేవర రంజిత్, మద్దిపట్ల సురేష్, కేవీకే రంగారావు, కుందుల సత్యనారాయణ, డాక్టర్ గూడూరి శ్రీనివాస్, అల్లూరి విక్రమాదిత్య, కొవ్వూరు పట్టణ, మండల టీడీపీ అధ్యక్షుడు దాయన రామకృష్ణ, వట్టికూటి వెంకటేశ్వరరావు, టీడీపీ సీనియర్ నాయకులు మండవ లక్ష్మణరావు, మద్దిపాటి నాగేశ్వరరావు, దేవీ సీఫుడ్స్ డైరెక్టర్ పొట్రు బ్రహ్మానందం, శశి విద్యాసంస్థల చైర్మన్ బూరుగుపల్లి వేణుగోపాలకృష్ణ, కొవ్వూరు, తణుకు, సగ్గొండలలోని ఆంధ్రసుగర్స్ గ్రూపు సంస్థల ఉద్యోగులు, సిబ్బంది, జిల్లా నలుమూలల నుంచి టీడీపీ, బీజేపీ, జనసేన, వైసీపీ, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు అధికసంఖ్యలో దొమ్మేరు చేరుకుని కృష్ణబాబుకు నివాళులు అర్పించారు. అంతిమయాత్రలో కృష్ణబాబు సోదరులు ది ఆంధ్రసుగర్స్ లిమిటెడ్ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ పెండ్యాల నరేంద్రనాథ్‌చౌదరి, జాయింట్ మేనేజింగ్ డైరెక్టర్ పెండ్యాల అచ్యుతరామయ్య (అచ్చిబాబు), కృష్ణబాబు ఇద్దరు కుమారులు వెంకట్రాయుడు, రవిబాబు (ఎండీ విభాస్ పోలిమర్స్), కుమార్తె అర్చన అల్లుడు ఎస్.రాజీవ్‌కృష్ణ, నవభారత్ ఇండస్ట్రీస్ మేనేజింగ్ డైరెక్టర్ బోళ్ల రాజీవ్, కృష్ణబాబు కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

అభివృద్ధి కోసమే తపించేవారు: మంత్రి తుమ్మల

కృష్ణబాబుతో తనకు అవినాభావ సంబంధం ఉండేదని, ఎప్పుడూ నియోజకవర్గ అభివృద్ధి కోసమే పరితపించేవారని తెలంగాణ వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. కృష్ణబాబు అంత్యక్రియల్లో పాల్గొనేందుకు వచ్చిన ఆయన మీడియాతో మాట్లాడుతూ కృష్ణబాబు మరణం నియోజకవర్గానికి తీరని లోటన్నారు. ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు ఆయన శాసనసభ్యునిగా కొనసాగిన కాలంలో చేపట్టారన్నారు. హోం మంత్రి తానేటి వనిత మాట్లాడుతూ నాలుగు దశాబ్దాలుగా ప్రజాసేవలో ఉండి మచ్చలేని నాయకుడిగా కృష్ణబాబు నిలిచారన్నారు. కొవ్వూరు నియోజకవర్గ అభివృద్ధికి ఆయన చేసిన సేవలను ప్రతి ఒక్కరూ గుర్తించుకుంటారన్నారు. ప్రజల హృదయాల్లో ఆయన చిరస్మరణీయుడిగా ఉంటారన్నారు. నెల్లూరు జిల్లా వెంకటగిరి శాసనసభ్యుడు ఆనం రామనారాయణ రెడ్డి మాట్లాడుతూ కృష్ణబాబు స్నేహానికి ప్రాణం ఇచ్చేవారని, నాలుగు దశాబ్దాలుగా ఇద్దరం ఎంతో సన్నిహితంగా మెలిగామని, ఆయన లేనిలోటు తీరనిదని అన్నారు.



ఇమ్మణి రాజేశ్వరి, కందుల దుర్గేష్



నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే ఆనం రామనారాయణరెడ్డి

దొంగ అరెస్టు..రిమాండ్‌కు తరలింపు

రాజమహేంద్రవరం, మే 22(ఆంధ్రజ్యోతి): బొమ్మూరు పోలీసులు ఒక దొంగను అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. సీఐ ఉమర్ తెలిపిన వివరాల ప్రకారం.. దివాన్‌చెరువు జీరో పాయింట్ వద్ద లారీలను ఆపి డ్రైవర్ల వద్ద నుంచి డబ్బులు, సెల్‌ఫోన్లు దొంగిలించడం, ఇళ్లల్లో దొంగతనాలపై ఇటీవల ఫిర్యాదులు వస్తున్నాయి. వీటిపై పోలీసులు ప్రత్యేక దృష్టి సారించి నిఘా పెట్టారు. ఈ క్రమంలో తన సెల్ దొంగిలించారంటూ ఓ డ్రైవరు చెప్పాడు. దర్యాప్తులో భాగంగా సాంకేతిక పరిజ్ఞానం ఉపయోగించి సెల్ ఉన్న ప్రదేశాన్ని గుర్తించారు. ఆ సెల్‌ఫోన్ లొకేషన్ ఆధారంగా దివాన్‌చెరువు హైస్కూల్ వద్ద ఒక వ్యక్తిని బుధవారం అదుపులోకి తీసుకున్నారు. అతడి వద్ద ఉన్న ఆధారాలను పరిశీలించి మహారాష్ట్రలోని అంతరగావ్‌కి చెందిన నన్న గోపాల్ షిండే ఈ దొంగతనాలకు పాల్పడుతున్నట్లు గుర్తించారు. అతడిని ప్రశ్నించగా దొంగతనాలు తానే చేస్తున్నట్లు చెప్పాడని సీఐ పేర్కొన్నారు. షిండే నుంచి వెండి వస్తువులను రికవరీ చేశామని.. అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించామన్నారు. అలాగే రాత్రి వేళల్లో గస్తీ పెంచామని చెప్పారు. అనుమానాస్పద వ్యక్తులు, వస్తువులు తారసపడితే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వడం ప్రతి ఒక్కరూ బాధ్యతగా భావించాలని ఆయన కోరారు.

గుర్తుతెలియని వాహనం ఢీకొని వ్యక్తి మృతి

ప్రత్తిపాడు, మే 22: కాకినాడ జిల్లా ప్రత్తిపాడు హైవేపై బుధవారం ఉదయం గుర్తు తెలియని వాహనం ఢీకొని ఒక వ్యక్తి మృతి చెందాడు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం..ఏలేశ్వరం మండలం లింగంపర్తి గ్రామానికి చెందిన విపర్తి తలుపులయ్య (35) ప్రత్తిపాడులోని బంధువుల ఇంటికి వచ్చి మంగళవారం వచ్చాడు. బుధవారం వేకువ జామున లింగంపర్తి వెళుతుండగా హైవేపై గుర్తు తెలియని వాహనం ఢీకొనగా తలుపులయ్య అక్కడికక్కడే మృతి చెందాడు. పోలీసులు మృతదేహాన్ని స్థానిక ప్రభుత్వాసుపత్రికి తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

అత్యాచారం కేసులో ఇద్దరు యువకుల అరెస్టు

గొల్లప్రోలు, మే 22: వృద్ధురాలిపై అత్యాచారానికి పాల్పడ్డ ఇద్దరు యువకులను పోలీసులు బుధవారం సాయంత్రం అరెస్టు చేశారు. గొల్లప్రోలు పోలీసుస్టేషన్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఇందుకు సంబంధించిన వివరాలను దిశ డీఎస్పీ ఆర్.రామచంద్రరావు వెల్లడించారు. పట్టణంలోని ఉన్న ఓ మకాంలో ఒంటరిగా జీవిస్తున్న 60 ఏళ్ల వృద్ధురాలిపై ఇద్దరు యువకులు అత్యాచారానికి పాల్పడిన సంగతి తెలిసిందే. దీంతో దర్యాప్తు చేయగా ఈ సంఘటనకు పాల్పడిన సామర్లకోటకు చెందిన కోటా చంద్రశేఖర్, తొండంగి మండలం ఏవీ నగరం గ్రామానికి చెందిన కాలబోయిన గంగాధర్‌ను రైల్వేస్టేషన్ సమీపంలో అరెస్టు చేసినట్లు డీఎస్పీ తెలిపారు. వీరిని గురువారం కోర్టులో హాజరు పరచనున్నట్లు చెప్పారు. సమావేశంలో గొల్లప్రోలు ఎస్ఐ బాలాజీ తదితరులు పాల్గొన్నారు.

బాలుడి మృతిపై అనుమానాలు

పూడ్చిపెట్టిన మృతదేహాన్ని వెలికితీసి పంచనామా నిర్వహించిన వైనం

రౌతులపూడి, మే 22: బాలుడు అనుమానాస్పద మృతిపై తల్లిదండ్రులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్టు రౌతులపూడి ఎస్ఐ అబ్దుల్ నబీ తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం... మండలంలో పారుపాక గ్రామానికి చెందిన పారుపల్లి రాంబాబు, వెంకటలక్ష్మి కుమారుడు సాకేత్(6) ఈనెల 16న వరుసకు మేనమామ అయిన కుసిరెడ్డి శ్రీనుతో కలిసి బైక్‌పై రౌతులపూడి నుంచి పారుపాక వెళ్తుండగా రౌతులపూడి గ్రామ శివారు బైక్ అదుపు తప్పి కిందపడిపోయాడు. తలకు గాయం కాగా వైద్య పరీక్షల నిమిత్తం కాకినాడ న్యూరో స్టార్ ఆసుపత్రికి తీసుకెళ్లగా వైద్యం పొందుతూ 16వ తేదీన మృతిచెందాడు. సాకేత్ మృతిచెందిన రోజు బంధువులు రావడంతో తల్లి దండ్రులు ఏ ఫిర్యాదు చేయలేదు. ప్రస్తుతం బాలుడు మృతిపై అనుమానం రావడంతో బుధవారం వారు స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేసినట్టు ఎస్ఐ తెలిపారు. తహాశీల్దార్ విద్యాపతి సమక్షంలో వైద్యులు పాతిపెట్టిన బాలుడు మృతదేహానికి పంచనామా నిర్వహించి మళ్లీ మృతదేహాన్ని పాతి పెట్టినట్టు తెలిపారు. కేసు దర్యాప్తులో ఉందని దర్యాప్తు అనంతరం మేనమామ కుసిరెడ్డి శ్రీనుపై చర్యలు తీసుకోనున్నట్టు ఎస్ఐ తెలిపారు.

నేడు అన్నమాచార్య జయంతి వేడుక

రాజమహేంద్రవరం అర్బన్, మే 22 : తాళ్లపాక అన్నమాచార్య 616వ జయంతి వేడుక ఈనెల 23వ తేదీ గురువారం రాజమహేంద్రవరం గోకవరం బస్టాండు సమీపంలోని ఎస్‌పీ బాలు స్మారక సంగీత మందిరం (డాక్టర్ కంటే వీరన్న చౌదరి క్రాంతి నర్సింగ్ హోం) వద్ద నిర్వహిస్తున్నట్టు రాకా సాంస్కృతిక సంస్థ అధ్యక్ష కార్యదర్శులు డాక్టర్ కంటే వీరన్న చౌదరి, జీవీ రమణ ఒక ప్రకటనలో తెలిపారు. తెలుగు పదానికి జన్మదినం పేరుతో సాయంత్రం 4.30 గంటలకు ప్రారంభమయ్యే ఈ కార్యక్రమానికి అందరూ ఆహ్వానితులేనని వారు పేర్కొన్నారు.

ఏజెన్సీ సమాచారం

ఓట్ల లెక్కింపు కేంద్రం పరిశీలన



పనులను పరిశీలిస్తున్న ఆర్వో, ఏఎస్పీ

రంపచోడవరం, మే 22: వచ్చే నెల 4వ తేదీన నిర్వహించే ఓట్ల లెక్కింపునకు సంబంధించి ఏర్పాట్లు ముమ్మరంగా జరుగుతున్నాయని రిటర్నింగ్ అధికారి ఎస్.ప్రశాంత్‌కుమార్ తెలిపారు. బుధవారం ఆయన ఏఎస్పీ జగదీష్ అడహళ్లితో కలిసి స్థానిక గిరిజన సంక్షేమ గురుకుల కళాశాల (బాలికలు)లో ఓట్ల లెక్కింపు కేంద్రాల పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా రిటర్నింగ్ అధికారి మాట్లాడుతూ అసెంబ్లీ, పార్లమెంట్ ఓట్ల లెక్కింపు కేంద్రాలను వేర్వేరుగా ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఏఎస్పీ మాట్లాడుతూ ఓట్ల లెక్కింపునకు పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు చేశామన్నారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా నిరంతరం పర్యవేక్షిస్తున్నామని చెప్పారు. కార్యక్రమంలో ఇన్‌స్పెక్టర్ ఆఫ్ సర్వే కె.దేవేంద్రుడు, తహశీల్దార్లు ఎ.కృష్ణజ్యోతి, నజీముల్లా, డీటీ కె.సుధాకర్‌బాబు, సీఆర్‌పీఎఫ్ అసిస్టెంట్ కమాండెంట్ జీఎంఎల్ నాయుడు, ఎస్‌ఐ వి.వెంకటేశ్వరరావు, ఎస్‌ఐ మెహన్‌రావు తదితరులు పాల్గొన్నారు.

శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే ఉపేక్షించేది లేదు



పార్టీల నాయకులతో సమావేశమైన ఎస్‌ఐ శివకుమార్

మోతుగూడెం, మే22: సార్వత్రిక ఎన్నికల కౌంటింగ్ నేపథ్యంలో జిల్లా ఎస్పీ తూహిన్ సిన్హా, చింతూరు ఇన్‌చార్జ్ ఏఎస్పీ, రంపచోడవరం ఓఎస్డీ కేవీ మహేశ్వర రెడ్డి, చింతూరు సీఐ గజేంద్రకుమార్ ఆదేశాలతో డొంకరాయి పోలీస్‌స్టేషన్ పరిధిలో ఉన్న రాజకీయ పార్టీల నాయకులతో ఎస్‌ఐ శివకుమార్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల ఫలితాల అనంతరం రాజకీయ కక్షతో కానీ అల్లర్లు ప్రేరేపించే విధంగా కానీ అవాంఛనీయ సంఘటనలకు, హింసాత్మక చర్యలకు పాల్పడినా, శాంతి భద్రతలకు విఘాతం కలిగించినా చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఇప్పటి వరకు డొంకరాయి పరిధిలో ఎటువంటి ఘర్షణలు చోటు చేసుకోలేదని, అందుకు సహకరించిన ప్రతి ఒక్క నాయకునికి కృతజ్ఞతలు తెలిపారు. ఇక ముందు కూడా ఎటువంటి గొడవలు అల్లర్లు జరగకుండా చూడాలని పార్టీ నాయకులకు సూచించారు.

లూజ్ పెట్రోల్ అమ్మితే చర్యలు

అడ్డతీగల, మే 22: అడ్డతీగల మండలంలో లూజ్ పెట్రోల్ అమ్మకాలపై పోలీసులు స్పందించారు. మండల పరిధిలో ఎవరైనా లూజ్ పెట్రోల్ అమ్మితే వారిపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. అంతే కాకుండా పెట్రోల్ బంక్‌లో వాహనాలలో తప్ప ప్లాస్టిక్ సీసాలలో పెట్రోల్ అమ్మకాలు నిలుపుదల చేయాలని నోటీసులు జారీ చేశామన్నారు. పోలీసులకు వ్యాపారులు సహకరించాలన్నారు. బెల్ట్ షాపులు నిర్వహించినా సహించేది లేదని హెచ్చరించారు.

రేపు నేత్ర వైద్య పరీక్షలు

దేవీపట్నం, మే 22: ఎలక్ట్రికల్ ఏఈ, సెంటినెల్ పవర్ క్లబ్ ఆధ్వర్యంలో ఈ నెల 24వ తేదీ శుక్రవారం మునినిగుంట గ్రామంలో కంటి, రక్త పరీక్షలు నిర్వహించనున్నట్టు విద్యుత్ శాఖ అధికారులు తెలిపారు. కంటి పరీక్షలు చేసి సమస్యలుంటే ఆపరేషన్ నిర్వహించి కళ్లజోళ్లు ఇస్తారన్నారు. షుగర్, బీపీ టెస్టులు కూడా చేయనున్నట్లు చెప్పారు.

వివిధ దుకాణాల నిర్వహణకు వేలం

దేవీపట్నం, మే 22: మండలంలోని గొందూరు గ్రామంలో వేంచేసిఉన్న శ్రీ గండిపోశమ్మ అమ్మవారి దేవస్థానంలో బుధవారం వివిధ హక్కులకుగాను బహిరంగ వేలం పాట నిర్వహించారు. కొబ్బరి చెక్కలు తీసుకొనుటకు ఒక సంవత్సర కాలానికి డి.పోసిబాబు రూ.1.2 లక్షలకు పాట దక్కించుకున్నారు.. అలాగే అమ్మవారి ఫొటోలు విక్రయించుకునే హక్కునకు బి.అప్పారావు రూ.88 వేలు, భక్తులు సమర్పించే చీరలు, రవికెలు తీసుకొనుటకు ఎస్.రమ్య రూ.3,52,500, పూజా సామగ్రి వగైరా విక్రయాలకు బి.అప్పారావు రూ.1.55 లక్షలకు పాట దక్కించుకున్నారు. గతంలో ఈ నాలుగు హక్కులకు రూ.4,79,500 పాట వెళ్లగా, ఇప్పుడు రూ.7,17,500 వెళ్లింది. అదనంగా రూ.2.38 లక్షలు పెరిగినట్లు ఈవో జీవీ లక్ష్మీకుమార్ తెలిపారు. లడ్డూ ప్రసాదం తయారీకి కిరాణా సామగ్రి సరఫరాకు, సప్లయి ఆఫ్ లేబర్‌కు సంబంధించి బహిరంగ వేలంలో ఎవరూ పాల్గొనకపోవడంతో వాయిదా వేశారు.

గోదావరికి మహా నీరాజనం

కొవ్వూరు, మే 22 : వైశాఖ పౌర్ణమిని పురస్కరించుకుని బుధవారం ప్రదోషకాలంలో అఖండ గోదావరిమాతకు 224వ మాసోత్సవ మహా నీరాజనం అందజేశారు. కొవ్వూరు గోదావరి నీరాజన సమితి అధ్యక్షుడు కలిగొట్ల కృష్ణారావు ఆధ్వర్యంలో గోష్పాదక్షేత్రంలోని ప్రధాన స్నానఘట్టంలో ఉన్న గోదావరిమాత ఆలయంలో బుధవారం సాయంత్రం అష్టోత్తర శత కుంకుమార్చనలు నిర్వహించారు. అనంతరం అఖండ గౌతమీ గోదావరిమాతకు (గోదారమ్మకు) మహానీరాజనం, దీపోత్సవం సమర్పించారు. పట్టణ, పరిసర ప్రాంతాలకు చెందిన భక్తులు అధికసంఖ్యలో పాల్గొన్నారు.

ఎలక్ట్రికల్ కార్

రీచార్జ్ షెడ్ టాప్ లేచిపోయింది

● ఎండకు ఎండి వానకు తడుస్తున్న రీచార్జ్ మిషన్లు



ఎలక్ట్రికల్ కారు రీచార్జ్ షెడ్డు టాప్ లేచిపోయి ఉన్న దృశ్యం

రాజమహేంద్రవరం సిటీ, మే 22: రాజమహేంద్రవరం నగరపాలక సంస్థ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఎలక్ట్రికల్ కార్ రీచార్జ్ బంక్ షెడ్డు ఇటీవల వచ్చిన గాలి వానలకు టాప్ లేచిపోయింది. దానిని అధికారులు పెద్దగా పట్టించుకోకపోవడంతో అది లక్షలు ఖర్చుచేసి కొనుగోలు చేసిన రీచార్జ్ మిషనరీ (ఎలక్ట్రికల్ పాయింట్స్) ఎండకు ఎండి వానకు తడుస్తున్నాయి. నగరపాలక సంస్థ పొల్యూషన్ కంట్రోల్‌లో భాగంగా నగరపాలక సంస్థ అధికారులకు ఎలక్ట్రికల్ కార్లను గతంలో కేటాయించారు. అవి అధికారుల సేవలను ముగించుకుని నగరపాలక సంస్థ కార్యాల య ప్రాంగణంలో ఉన్న చార్జింగ్ పాయింట్‌కు డ్రైవర్లు తీసుకువచ్చి వాటికి చార్జింగ్ చేసి వినియోగిస్తుంటారు. దానికోసం సుమారు 200 గజాలా స్థలంలో చార్జింగ్ పాయింట్‌ను లక్షలు ఖర్చుచేసి షెడ్డు నిర్మించి ఏర్పాటు చేశారు. మోడ్రన్‌గా ఈ షెడ్డును ఏర్పాటు చేసినప్పుడు దాని పై కప్పుగా ఫైబర్ రెగ్జీనా షీట్‌ను అమర్చారు. వర్షం పడినప్పుడు ఇబ్బంది కలుగకుండా ఏర్పాటుచేశారు. దాని నాణ్యత పుణ్యామాంటూ ఇటీవల కురిసిన వర్షానికి, గాలికి అది పూర్తిగా దెబ్బతింది. వెంటనే స్పందించాల్సిన అధికారులు అలాగే వదిలేశారు. దీంతో అత్యధిక ఉష్ణోగ్రతలకు చార్జింగ్ పాయింట్ మిషనరీ ఎం డింది, వానలకు తడుతుస్తోంది. అధికారులలో చలనం రావడం లేదు. ఇలాగేవుంటే చార్జింగ్ పాయింట్లు కూడా తడిసి దెబ్బ తినే అవకాశం ఉంది.

జిల్లా ఓపెన్ మహిళల చదరంగం పోటీలు

రాజమహేంద్రవరం కల్చరల్ మే 21: తూర్పుగోదావరి జిల్లా చదరంగం సంఘం ఆధ్వర్యంలో జిల్లా ఓపెన్ మహిళల చదరంగం పోటీలు రాజమండ్రి, ది ఐరన్ అండ్ పెయింటర్స్ అసోసియేషన్ హాలులో నిర్వహిస్తున్నారు. ఈ పోటీలకు జిల్లా నలుమూలల నుంచి సుమారు 65మంది క్రీడాకారులు పాల్గొన్నారు. పురుషుల విభాగంలో గెలుపొందిన మొదటి నలుగురు విజేతలు విజయవాడలో ఈనెల 27 నుంచి 28 వరకు జరిగే పురుషుల రాష్ట్ర పోటీలకు మన జిల్లా తరపున ప్రాతినిధ్యం వహిస్తారు. మహిళల విభాగంలో గెలుపొందిన మొదటి నలుగురు విజేతలు హిందుపూర్‌లో 25 నుంచి 26 వరకు జరిగే మహిళల రాష్ట్ర పోటీలు మన జిల్లా తరపున ప్రాతినిధ్యం వహిస్తారని జిల్లా చదరంగం సంఘం కార్యదర్శి జి.వి.కుమార్ తెలిపారు. ఓపెన్ విభాగంలో కె.భాస్కర సుశాంత్, వై.కళ్యాణ్ కుమార్, కె.సీతాసాగర్, ఐ.గోపి కృష్ణ, మహిళల విభాగంలో కరక అక్షయ, కొరుకొండ రష్మి, కోరుకొండ రిషిత్, టి.వి.ఎస్.కావ్యశ్రీ గెలుపొందారు. ఈ పోటీలలో గెలుపొందిన విజేతలకు వై.కళ్యాణ్‌కుమార్, ఆంధ్రా చెస్ అసోసియేషన్ సంయుక్త కార్యదర్శి జి.వి.కుమార్ సంఘం కార్యదర్శి బత్తుల కృష్ణ, అసోసియేషన్ మెంబర్లు కుమార్ విత్తనాల, జి.వి.ఎస్.లక్ష్మి, జి.హేమచంద్రమౌళి బహుమతి ప్రధానం చేశారు.

కార్యకర్త మొక్కు చెల్లించిన నల్లమిల్లి

అనపర్తి, మే 22 : అనపర్తి నియోజకవర్గ ఎన్డీయే కూటమి అభ్యర్థిత్వంపై ఏర్పడిన సందిగ్ధతపై పెదపూడి మండలం గొల్లల మామిడాడకు చెందిన టీడీపీ నాయకుడు పబ్బినీడి గోవిందు మొక్కుకున్న మొక్కును ఎన్డీయే కూటమి బీజేపీ అభ్యర్థి నల్లమిల్లి రామకృష్ణారెడ్డి చెల్లించుకున్నారు. గ్రామానికి చెందిన గోవిందు ఎన్డీయే అభ్యర్థిత్వం నల్లమిల్లి రామకృష్ణారెడ్డి ఖరారైతే స్వామి వారికి 101 కొబ్బరికాయలు నల్లమిల్లి చేతుల మీదుగా చెల్లిస్తానని మొక్కుకున్నారు. దీంతో బుధవారం నల్లమిల్లి అలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కు చెల్లించుకున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ జుత్తుగ సూర్యకుమారి, ఎన్డీయే నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



గొల్లలమామిడాడలో వరసిద్ధి వినాయకుడిని దర్శించుకుంటున్న రామకృష్ణారెడ్డి

స్కేటింగ్‌లో గోల్డ్ మెడలిస్టుకు ఎస్పీ అభినందనలు



గోల్డ్‌మెడల్ సాధించిన లలిత్‌ని అభినందిస్తున్న ఎస్పీ జగదీశ్

రాజమహేంద్రవరం, మే 22(ఆంధ్రజ్యోతి): స్కేటింగ్‌లో గోల్డ్ మెడల్ సాధించిన చిన్నారిని ఎస్పీ జగదీశ్ అభినందించారు. ఆర్ఎస్ఎఫ్ఐ నేషనల్ స్కేటింగ్ ర్యాంకింగ్‌లో భాగంగా గోవాలో జరిగిన పోటీలో బంగారు పతకం సాధించిన రాజమహేంద్రవరానికి చెందిన కొండి లలిత్ వర్మను ఎస్పీ జగదీశ్ అభినందించారు. రింక్ 5 రోడ్ రేస్‌లో బంగారు పతకం, రింక్ 6లో రజిత పతకాన్ని లలిత్ సాధించాడు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ విద్యార్థులు చదువుతోపాటు క్రీడలపై కూడా దృష్టి సారించాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో కోచ్ కె.నాగబాబు, కె.లక్ష్మణ్, లలిత్ తల్లిదండ్రులు పాల్గొన్నారు.

రెండు కార్లు ఢీ

● ఇద్దరికి తీవ్రగాయాలు

గోపాలపురం, మే 22: ఎదురెదురుగా వస్తున్న రెండుకార్లు ఢీకొన్న సంఘటనలో ఒక కారు నుజ్జునుజ్జయి మరో కారు పంటబోదిలో తిరగబడిన సంఘటన మండలంలోని కరిచర్లగూడెం, గోపాలపురం గ్రామాల మధ్య జాతీయ రహదారిపై బుధవారం సాయంత్రం చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం గోపాలపురం వైపు నుంచి కొయ్యలగూడెం గ్రామానికి చెందిన ఇల్లిన సోమరాజు తన కుటుంబ సభ్యులతో కలిసి రాజమండ్రి వెళ్లి తిరిగి వస్తుండగా కొయ్యలగూడెం వైపు నుంచి వస్తున్న కారు ఒకదానికి ఒకటి ఎదురెదురుగా ఢీకొన్నాయన్నారు. ఈ సంఘటనలో కొయ్యలగూడెం వైపు నుంచి వస్తున్న కారు పంటబోదెలో బోర్లాపడగా ఇల్లిన సోమరాజుతో పాటు అతని భార్యకు తీవ్ర గాయాలయ్యాయి. స్థానికులు ఇచ్చిన సమాచారంతో 108వాహనంలో క్షతగాత్రులను గోపాలపురం సామాజిక ఆరోగ్య కేంద్రానికి తరలించారు. ఈ ప్రమాదంలో ఎటువంటి ప్రాణనష్టం జరగ లేదన్నారు.

యాంత్రీకరణతో తగ్గుతున్న పెట్టుబడి

● వ్యవసాయ కళాశాల అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ సాయి గంగాధరరావు



దొమ్మేరులో రైతులకు అవగాహన కల్పిస్తున్న అసిస్టెంట్ ప్రొఫెసర్ సాయి గంగధరరావు

కొవ్వూరు, మే 22: వ్యవసాయ సాగులో యాంత్రీకరణ పరికరాల వినియోగంతో రైతులు పెట్టుబడి ఖర్చు తగ్గించుకోవచ్చునని రాజమహేంద్రవరం వ్యవసాయ కళాశాల అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ డి.సాయిగంగాధరరావు అన్నారు. కొవ్వూరు మండలం దొమ్మేరులో అచార్య ఎన్‌జీ రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం, వ్యవసాయ కళాశాల అసోసియేట్ డీన్ డా.కె.వి.రమణమూర్తి ఆధ్వ ర్యంలో బుధవారం జాతీయ సేవాపథకం కార్యక్రమాన్ని నిర్వహించారు. వ్యవసాయ సాగులో యాంత్రీకరణ ప్రాముఖ్యం, ఎలుకల నివారణకై తీసుకోవాల్సిన యాజమాన్య పద్ధతులపై రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు. అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ డి.సా యి గంగాధరరావు మాట్లాడుతూ యాంత్రీకరణ వలన సాగులో పెట్టుబడి ఖర్చు తగ్గుతుందన్నారు. మూడు లేక నాలుగు సంవత్సరాల కొకసారి సబ్ సాయిలర్‌తో నేలను దున్నడం వలన నేలలో ఉన్న పోషకాలు ఉపరితలంలోకి చేరి మొక్కకు అందుతాయన్నారు. మొక్కల వేరు వ్యవస్థ బాగా అభివృద్ధి చెందుతుందన్నారు. యాంత్రీకరణ పరికరాల ప్రదర్శన ఏర్పాటుచేసి వాటి పనితీరును వివరించారు. డాక్టర్ డి.అనూష ఎలుకల నివారణకై విషపు ఎర తయారుచేసే విధానాన్ని రైతులకు వివరించారు. విషపు ఎర తయారుచేసి చూపించారు. ఎలుకలు సమగ్ర నివారణకై రైతులు సామూహిక విధానాలను అవలంబించాలన్నారు. కార్యక్రమంలో ఎన్.ఎస్.ఎస్ అధికారులు డాక్టర్ కె.దక్షిణామూర్తి, డాక్టర్ సి.హెచ్. సునీత, డాక్టర్ కె.రవికుమార్, గ్రామస్తులు, రైతులు, వ్యవసాయ కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు.

రేపటి నుంచి

పదో తరగతి సప్లిమెంటరీ పరీక్షలు



ఎంఈవో కె.శ్రీనివాసరావు

రంగంపేట, మే 22: రంగంపేట మండలం సింగంపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఈ నెల 24 నుంచి 31వ తేదీ వరకు పదవతరగతి సప్లిమెంటరీ పరీక్షలు జరుగుతాయని రంగంపేట మండల విద్యాశాఖాధికారి కె.శ్రీనివాసరావు తెలిపారు. బుధవారం ఆయన స్థానిక విలేకర్లతో మాట్లాడుతూ ఈ పరీక్షలకు 175 మంది విద్యార్థులు తెలుగుమీడియం, 67మంది విద్యార్థులు ఇంగ్లీషు మీడియం మొత్తం 242 మంది విద్యార్థులు పరీక్ష రాయనున్నారన్నారు. ఉదయం 9.30 గంటల నుంచి మధ్యాహ్నం 12.45 గంటల వరకు నిర్వహించే ఈ పరీక్షలకు విద్యార్థులు సకాలంలో హాజరవ్వాలన్నారు. పరీక్షా కేంద్రంవద్ద అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తిచేస్తామని ఎంఈవో కె.శ్రీనివాసరావు తెలిపారు.

హిందూ ధర్మ పరిరక్షణకోసం

కశ్మీరు నుంచి కన్యాకుమారికి పాదయాత్ర

నిడదవోలు, మే 22 : హిందూ ధర్మ పరిరక్షణ కోసం యువతలో దేశభక్తిని పెంపొందించేందుకు కాశ్మీరు నుంచి కన్యాకుమారి వరకు పాదయాత్ర చేస్తున్న ఆర్.ఎస్.ఎస్.కు చెందిన శివకరణ్‌సింగ్ బుధవారం నిడదవోలుకు చేరు కున్నారు. నిడదవోలు మండలం గోపవరం వద్ద కరణ్‌సింగ్‌కు ఆర్.ఎస్.ఎస్‌కు చెందిన వే దుల జనార్ధనరావు, పూర్వపు ఏబీవీపీ రాష్ట్ర జాయింట్ సెక్రటరీ అనూష, రాజో లు బాలసుబ్రహ్మణ్యశర్మ, సుబ్బారాయుడు, రామారావు తదితర్లు ఘనస్వాగతం పలికారు. అనంతరం శివకరణ్‌సింగ్ విలేకర్లతో మాట్లాడుతూ ఉత్తరప్రదేశ్‌లోని పత్తేపూర్ జిల్లాకు చెందిన తాను మార్చి 25, 2022న కాశ్మీరు నుంచి పాద యాత్ర ప్రారంభించానని అన్నారు. సుమారు ఇప్పటివరకు 14 వేల కిలోమీటర్లు పాదయాత్ర చేశానని అన్నారు. దేశంలో హిందూధర్మ పరిరక్షణకోసం జవానులు, రైతులు సంక్షేమం కోసం దేశ అభివృద్ధి ఆకాంక్షిస్తూ పాదయాత్ర చేస్తున్నానని అన్నారు. కాళ్లకు చెప్పులు కూడా లేకుండా ఎండా వానలను లెక్కచేయకుండా యువతను చైతన్య పరుస్తూ ఈ పాదయాత్ర సాగిస్తున్నానని అన్నారు. కన్యాకుమారి చేరుకుని అటు నుంచి రామేశ్వరం చేరుకోవడంతో తన పాదయాత్ర ముగుస్తుందన్నారు.



శివకరణ్ సింగ్‌కు స్వాగతం పలుకుతున్న నిడదవోలుకు చెందిన ఆర్.ఎస్.ఎస్ కార్యకర్తలు



దేవరపల్లిలో ఆర్ఎం ఆదిశేషయ్యతో సమావేశమైన పొగాకు రైతు సంఘం నాయకులు

లోగ్రేడ్ పొగాకు

కొనుగోలు చేయాలి

● పొగాకు వేలం కేంద్రాల రైతు సంఘం నాయకులు డిమాండ్

దేవరపల్లి, మే 22: లోగ్రేడ్ పొగాకును కొనుగోలు చేయాలని ఎస్ఎల్ఎస్ ఏరియా ఐదు పొగాకు వేలం కేంద్రాల రైతు సంఘం నాయకులు డిమాండ్ చేశారు. దేవరపల్లి పొగాకు వేలం కేంద్రంలో బుధవారం రాజమహేంద్రవరం పొగాకుబోర్డు రీజనల్ మేనేజర్‌తో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పొగాకుబోర్డు రైతు సంఘం నాయకులు కరుటూరి శ్రీనివాస్, పరిమి రాంబా బు, విల్లూరి రాంబాబు, గద్దే శేషగిరిరావులు మాట్లాడుతూ పొగాకు వేలం ప్రక్రియలో మొదటి ఏ గ్రేడ్ సెకండ్ గ్రేడ్‌లు కొనుగోలు చేస్తున్నారని లోగ్రేడ్ పొగాకును కొనుగోలు చేయడంలేదని ఆందోళన వ్యక్తం చేశారు. పొగాకు గ్రేడ్ కిలో రూ.340 పలుకుతుండగా లోగ్రేడ్ పొగాకు రూ.235 కొనుగోలు చేశారని ఇప్పుడు లోగ్రేడ్ పొగాకును కొనడానికి పొగాకు కంపెనీ ప్రతినిధులు ముందుకు రావడంలేదని పస్టు, సెకండ్ గ్రేడ్‌లు ఏ విధంగా అయితే కొనుగోలు చేస్తున్నారో లోగ్రేడ్ పొగాకును కూడా కొనుగోలు చేయాలని కంపెనీ ప్రతినిధులతో సమావేశం ఏర్పాటుచేయాలని ఆర్ఎం ఆదిశేషయ్యకు రైతులు తెలిపారు. ఈ విషయంపై వచ్చే మంగళవారం కొయ్యలగూడెం వేలం కేంద్రంలో ఐదు పొగాకు వేలం కేంద్రాల రైతు సంఘం నాయకులతో సమావేశం నిర్వహిస్తామనిఆ తెలిపారు. కార్యక్రమంలో రైతు సంఘం నాయ కులు సత్రం వెంకటేశ్వరరావు, కాకర్ల నంది, తదితరులు పాల్గొన్నారు.

భూసార పరీక్షలో నిర్లక్ష్యం తగదు

దివాన్‌చెరువు, మే 22: రైతులకు మేలు కలిగించే భూసార పరీక్షలుచేసే విషయంలో ప్రభుత్వం నిర్లక్ష్యధోరణి అవలంబించడం తగదని టీడీపీ జిల్లా యాదవ సాధికార కమిటీ అధ్యక్షుడు బత్తుల నాగేశ్వరరావు(నాగు) అన్నారు. బుధవారం స్థానిక విలేకరులతో ఆయన మాట్లాడుతూ రైతుల వ్యవసాయ క్షేత్రాలలోని మట్టి నమూనాలను సేకరించి వాటికి పరీక్షలు జరిపి ఏఏ పంటలకు ఏఏ ఎరువులు ఎంత మోతాదులో వాడాలో వ్యవసాయశాఖ ద్వారా తెలిపితే అన్నదాతలకు ఉపయుక్తంగా ఉంటుందన్నారు. వేసవి కాలంలో పంటపొలాలు చాలావరకూ ఖాళీగా ఉంటాయని చెప్పారు. అందుకే భూసార పరీక్షలకు వేసవికాలం ఎంతో అనుకూలమన్నారు. సంబంధిత అధికారులు ఇప్పటికైనా స్పందించి వెంటనే భూసార పరీక్షలు చేపట్టి వేగవంతంగా పూర్తిచేయాలని నాగు డిమాండ్ చేశారు.

జూన్ 1 నుంచి ఇంటర్ క్లాసులు ప్రారంభం

బిక్కవోలు, మే 22: బిక్కవోలు ఉన్నత పాఠశాలలో జూన్ 1నుంచి ఇంటర్ మొదటి సంవత్సరం క్లాసులు ప్రారంభిస్తున్నామని పాఠశాల ప్రధానోపాధ్యాయుడు పీవీ ప్రభాకరరావు బుధవారం తెలిపారు. ఈఏడాది తమ పాఠశాలకు కో-ఎడ్యుకేషన్ జూనియర్ కళాశాల మంజూరైందని ప్రస్తుతం ఎంపీసీ, సీఈసీ గ్రూపులు ప్రారంభిస్తున్నామన్నారు. మండలంలో పదో తరగతి పాసైన బాల, బాలికలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు.

ఆరోగ్యశ్రీని

అనారోగ్యశ్రీగా మార్చేసిన జగన్

● మాజీ ఎమ్మెల్సీ ఆదిరెడ్డి అప్పారావు



రాజమహేంద్రవరం సిటీ, మే 22 : ఆరోగ్యశ్రీని అనారోగ్యశ్రీగా మార్చేసిన ఘనుడు ముఖ్యమంత్రి జగన్ అని టీడీపీ సీనియర్ నేత, మాజీ ఎమ్మెల్సీ ఆదిరెడ్డి అప్పారావు అన్నారు. ఈమేరకు బుధవారం ఆయన రాజమహేంద్రవరంలో ఒక ప్రకటన విడుదల చేశారు. కమీషన్లు దండుకొన్న జగన్ ఆరోగ్యశ్రీ బిల్లులను ఆసుపత్రులకు చెల్లించకపోవడంతో వైద్యసేవలు నిలిచిపోయాయని సామాన్య ప్రజలు తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. కేంద్రం నుంచి వచ్చిన నిధులను జగన్ దారి మళ్లించాడన్నారు. ప్రజలకు అత్యవసరమైన వైద్యానికి ప్రాధాన్యం ఇవ్వకుండా అస్మదీయులకు రూ.15వేల కోట్ల వరకు జగన్ కట్టబెట్టారని మండిపడ్డారు. ఓట్ల కోసం గ్రామాల్లో వైద్యులను ఉపయోగించుకుని ప్రచారాలు చేశారని ధ్వజమెత్తారు. అరాచకం సృష్టించి బుద్ధిలేకుండా బయటకు వచ్చి వైసీపీ నేతలు జోగి రమేష్, అంబటి రాంబాబులు మాట్లాడుతున్నారని అన్నారు.

ఎమ్మెల్యే పిన్నెల్లిపై

చర్యలు తీసుకోవడంలో వైఫల్యం

● టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గన్నికృష్ణ

రాజమహేంద్రవరం సిటీ, మే 22: ప్రజాస్వామ్య పద్ధతిలో జరగాల్సిన ఎన్నికలలో అరాచకం, దౌర్జన్యాలకు పాల్పడిన ఎమ్మెల్యే పిన్నెలి రామకృష్ణారెడ్డిపై చర్యలు తీసుకోవడంలో అధికారులు వైఫల్యం చెందారని టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గన్నికృష్ణ అన్నారు. ఈమేరకు బుధవారం ఆయన రాజమహేంద్రవరంలో ఒక ప్రకటన విడుదల చేశారు. మాచర్ల నియోజకవర్గంలో పాల్వాయిగేటు ఈవీఎం ధ్వంసం ఘటనలో అడుగడుగునా అధికారులు వైఫల్యం కనిపించిందన్నారు. ప్రిసైడింగ్ అధికారి నుంచి సీఈవో వరకు అన్నిస్థాయిల్లో వైఫల్యాలు కనిపించాయన్నారు. ఈవీఎం ధ్వంసం ఘటనపై బాధ్యత మరచిన ఎన్నికల యంత్రాంగం ఎమ్మెల్యే దుశ్చర్యలను ఏ స్థాయిలోనూ పరిశీలించలేదన్నారు. చివరకు కేంద్ర ఎన్నికల కమిషన్ ఆగ్రహించడంతో సిట్ విచారణ జరిగిందని పిన్నెల్లిని అరెస్టు చేయడానికి ఇప్పుడు సిద్ధమయ్యారని చెప్పారు. ఎన్నికల్లో ఎవరెవరు ఇలాంటి తప్పులు, దౌర్జన్యాలకు పాల్పడకుండా కఠిన శిక్షలు వేయాలని గన్ని కోరారు. విదేశాలకు పారిపోవడానికి ప్రయత్నిస్తున్న అతన్ని వెంటనే అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. ఓటమి చెందడం ఖాయమని తెలిసే వైసీపీ దౌర్జన్యాలు, దాడులకు దిగుతుందని, అందువలన జూన్ 4న జరిగే కౌటింగ్ రోజు టీడీపీ శ్రేణులు చాలా అప్రమత్తంగా ఉండాలన్నారు. వైసీపీ దుర్మార్గపు చర్యలను న్యాయబద్ధంగా ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉండాలని గన్నికృష్ణ విజ్ఞప్తి చేశారు.

ఓటు గోప్యతను కాపాడుకుంటున్న ఓటర్లు

● నాయకుల్లో అయోమయం

దివాన్‌చెరువు/రాజానగరం, మే22 : పోలింగ్ జరిగి పదిరోజులు అయినా ఓటర్లు మాత్రం తమ ఓటు గోప్యతను బహిరంగపరచకుండా కాపాడుకుంటున్నారు. తమకు తెలిసిన రాజకీయ నాయకులు ఎవరైనా ఎదురుపడి ఏ పార్టీకి ఓటు వేశావని అడిగితే మనపార్టీకే అంటూ సమాధానం ఇస్తున్నారు. తద్వారా విజయావ కాశాలపై ఆయా పార్టీల వారికి ఆశలను మరింత పెంచుతున్నారు. పార్టీలతో సంబంధంలేని వ్యక్తులు ఎవరైనా ఈవిషయమై అడిగితే నవ్వుతూ సమాధానం దాటవేస్తున్నారు. పోలింగ్ సమయంలో రాజకీయ పార్టీలవారు పంచిన సొమ్ముతీసుకున్న ఓటర్లలో కొందరు ఓటు విషయంలో తాము ముందుగా నిర్ణయించుకున్న వారికే ఓటు వేశారని తెలుస్తోంది. అనంతరం పోలింగ్ కేంద్రాల వద్ద ఎదురైన ఆయా పార్టీలకు చెందిన వారిని చూసి చిరునవ్వులు చిందించి అక్కడి నుంచి వెళ్లిపోయారు. దాంతో ఆ ఓటరు తమకే ఓటువేశాడని ఆయా పార్టీలకు చెందిన కొందరు లెక్కలు వేసుకున్నారు. పోలింగ్ ముగిసి పదిరోజులు అయినప్పటికీ ఇంకా చాలామంది ఓటర్లు అదేవిధంగా గుంభనంగా ఉంటున్నారు. అయితే గతంలో ఎప్పుడూ ఓటర్లుసైతం ఈవిధమైన గోప్యతను పాటించ లేదని, అందుకు భిన్నంగా ఈ దఫా పరిస్థితులు ఉన్నాయని పలువురు విశ్లేషకులు అంటున్నారు. ఎన్నికలకు దాదాపు అయిదారు నెలల ముందు నుంచీ అధికార వైసీపీతోపాటు ప్రతిపక్ష టీడీపీ, జనసేన పార్టీలు వివిధ కార్యక్రమాల ద్వారా ప్రజలకు మరింత చేరువయ్యేందుకు ప్రయత్నించారు. ఇక ఎన్నికల నోటిఫికేషన్ విడుదలై, అభ్యర్థులు ఖరారైన తర్వాత కూడా ప్రధాన రాజకీయ పార్టీలు బాగానే వ్యయపరచాయి. అలాగే పోలింగ్‌కు ఒకటి, రెండు రోజుల ముందు నుంచీ ఓటర్లుకు రూ.1500 నుంచి రూ.3000 వరకూ పంచారు. చాలామంది ఓటర్లు రెండు ప్రధానపార్టీల వద్ద సొమ్ము తీసుకున్నారు. పోలింగ్ రోజు ఉదయమే పోలింగ్ కేంద్రా లకు వెళ్లి క్యూలైన్లలో ఓపికగా నిల్చుని ఓట్లు వేశారు. అయితే ప్రస్తుతం ఓటర్లు తీరుచూస్తే వారు ఏపార్టీవైపు మొగ్గు చూపారో అంతుచిక్కడం లేదని పరిశీలకులు అభిప్రాయపడుతున్నారు. ఓట్లు లెక్కింపు జరిగే జూన్ 4నే ఆవిషయం తేలుతుందని వారంటున్నారు.



బొమ్మూరులో కత్తితో బెదిరించి.. 40 కాసుల బంగారం చోరీ

రంగులూ.. హంగులే చదువేది?



- జగన్ జమానా ఐదేళ్ల నిర్వాకం
- నాడు-నేడుకు వందల కోట్లు
- రోజుకో కొత్త సిలబస్.. పూటకో ట్యాబ్
- విద్యార్థులు, ఉపాధ్యాయుల్లో గందరగోళం
- ప్రభుత్వ విద్యార్థిపై ప్రైవేటు పైచేయి

(రాజమహేంద్రవరం -ఆంధ్రజ్యోతి)

'పాఠశాలలకు రంగులేస్తున్నాం.. టోఫెల్, సీబీఎస్‌సీ, ఐబీ ప్రవేశపెడుతున్నాం.. ఇంటరాక్టివ్ ఫ్లాట్ ప్యానల్స్ బిగించాం.. ట్యాబ్‌లు ఇస్తున్నాం.. గోరుముద్ద తినిపిస్తున్నాం..' ఇదీ సీఎం జగన్ ఐదేళ్లలో పదే పదే కొట్టిన టముకు. అలాగైతే ప్రభుత్వ విద్యార్థి ప్రైవేటు విద్యార్థిని మించిపోవాలి. కనీసం సరిసమానం కావాలి. కానీ అలా జరగలేదు. ఈ ఐదేళ్లలో ప్రభుత్వ పాఠశాలల నుంచి ప్రైవేటుకు వలసలు ఎక్కువయ్యాయి. ప్రతి ఏడాది ఫలితాలు కూడా ప్రభుత్వ తీరును వెక్కిరించే విధంగా ఉంటున్నాయి. ఈసారి కూడా అదే జరిగింది. రాష్ట్ర ప్రభుత్వ విద్యార్థుల అభ్యసన సామర్థ్యం తగ్గడంపై 'ఆంధ్రజ్యోతి' ప్రత్యేక విశ్లేషణాత్మక కథనం ఇది...

రాష్ట్రప్రభుత్వ విద్యార్థులకంటే ప్రైవేటు పాఠశాలల విద్యార్థులే మెరుగ్గా ఉన్నారంటూ పాఠశాల విద్యాశాఖ ముఖ్య కార్యదర్శి ప్రవీణ్ ప్రకాశ్ తాజాగా అసహనం వ్యక్తం చేయడం జగన్ ప్రభుత్వం ఆర్భాటాలకు పోయిందనడానికి రుజువుగా నిలుస్తోంది. కొద్దినెలల కిందట ఆయన ప్రభుత్వ పాఠశాలల్లో కలియదిరిగారు. ఆ రిజిస్టరు, ఈ పుస్తకం అంటూ హల్‌చల్ చేశారు. తీరా ఫలితాలు చూస్తే ప్రభుత్వ పాఠశాలల పరిస్థితి దయనీయంగా ఉందని చివరకు బోధపడింది. వాస్తవానికి రాజకీయ ప్రచారంలో భాగంగా రంగులు, హంగులకు ప్రాధాన్యం ఇవ్వడంతో బోధన నీరసించింది. ఉపాధ్యాయులకు అసలు పనులకంటే కొసరు పనులు ఎక్కువైపోయాయి. రోజుకో సిలబస్, పూటకో ట్యాబ్ అంటూ స్థిమితం లేని విధానాలతో విద్యార్థులు అయోమయానికి గురయ్యారు. తరగతి గదుల్లో ఉండాల్సిన ఉపాధ్యాయులను జీతాలు కూడా ఇవ్వకుండా ప్రభుత్వం వేధించి చివరికి వారిని రోడ్డెక్కించింది. ప్రభుత్వ సెక్టారులో చదువు చతికిలపడడానికి అసలు కారణం వైసీపీ పాలకుల తీరేనని అంతర్గతంగా విద్యారంగంలో చర్చించుకుంటున్నారు. ఈ ప్రభుత్వం వచ్చాక క్రమంగా గాడితప్పి అస్తవ్యస్తంగా మారిన విద్యా వ్యవస్థలో విద్యార్థికి ఉపాధ్యాయులకు పెనవేసుకుపోయిన కంటికి కనిపించని అనుబంధం పలచబడి బోధన ప్రమాదంలో పడిపోయిందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఎంతసేపూ ప్రచారమే పరమావధిగా ట్యాబ్‌లు, ఫ్లాట్‌ప్యానల్స్, విద్యా కానుక, బటన్ నొక్కుడుతో ఏదో చేసేస్తున్నామంటూ చెప్పుకొచ్చిన జగన్ ప్రభుత్వం.. అసలు పిల్లలు ఎందుకు ప్రభుత్వ పాఠశాలకు దూరమవుతున్నారనే విషయాన్ని పట్టించుకోలేదు. లెక్కలన్నీ బయటపెడితే డొల్లతనం జనాలకు తెలిసిపోతుందని ప్రభుత్వ బడుల్లో పిల్లల సంఖ్య తదితర వివరాలను పాఠశాల విద్యాశాఖ రహస్య సమాచారంగా మార్చుచేసింది. గతేడాది వరకూ వెబ్‌సైటులో తరగతుల వారీగా విద్యార్థుల సంఖ్య అందుబాటులో ఉంచేవాళ్లు. కానీ ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులు తగ్గుముఖం పట్టడంతో ఆర్భాటాలన్నీ అబద్ధాలని తేలిపోతాయనే భయంతో ఆ వివరాలను తొలగించారు. పిల్లలను సెల్‌ఫోన్లకు సాధ్యమైనంత దూరంగా ఉంచాలని వైద్య, విద్యానిపుణులు సూచిస్తున్నారు. వాటివల్ల పిల్లల జీవితాలపై దుష్ప్రభావం పడుతోందని గగ్గోలు పెడుతున్నారు. పిల్లల మంకుపట్టుకు కరిగిపోయి సెల్‌ఫోన్లు, ట్యాబ్‌లు కొనిస్తున్న తల్లిదండ్రులు తర్వాత తలపోటును తట్టుకోలేకపోతున్నారు. ఆ అవస్థకు ప్రభుత్వం అందించే ట్యాబ్‌లు జత కలిశాయి. దీంతో అటు ఉపాధ్యాయులకు, ఇటు తల్లిదండ్రులకు పిల్లలను కాపాడుకోవడం కత్తిమీద సాములా మారింది. ట్యాబ్‌లలో ఎంతసేపు విద్యార్థులు కంటెంట్ చూస్తున్నారు. ఏమి చదివి, ఏమి అవగాహన చేసుకుంటున్నారనే విషయాలను గమనించడం, ట్యాబ్‌లను జాగ్రత్తగా చూడడం, పాడైతే బాగుచేయించడం ఉపాధ్యాయులకు పెద్ద పనైపోయింది.

ఉపాధ్యాయులకు పనికిమించిన భారం

2022లో ఇచ్చిన ట్యాబ్‌లతోనే పిల్లలను గమనిస్తూ పెడదోవ పడుతుంటే వారించడం ఉపాధ్యాయులకు పనికి మించిన భారమైంది. ఆ ట్యాబ్‌లో ముందుగా పొందుపర్చిన కంటెంట్ మినహా ఇతరత్రా యాప్‌లు పనిచేయకుండా జాగ్రత్తలు తీసుకున్నామని ప్రభుత్వం చెప్పింది. కానీ ఆ ట్యాబ్‌లను యూట్యూబ్, వాట్సాప్ వంటి యాప్‌లను పిల్లలు యథేచ్ఛగా వాడుకున్నారు. కొందరు పిల్లలు అదుపు తప్పారు కూడా. ఓ పాఠశాలలో ఓ విద్యార్థి అదే పాఠశాలలో చదువుతున్న విద్యార్థినికి అశ్లీల దృశ్యాలను పంపించగా తల్లిదండ్రులు పెద్ద దుమారమే రేపారు. దీంతో విద్యార్థులకు, వారి తల్లిదండ్రులకు సర్దిచెప్పడానికి ఉపాధ్యాయుల తల ప్రాణం తోకకు వచ్చింది. చాలామంది విద్యార్థులు స్కూల్‌లో ఎలావున్నా ఇంటికెళ్లాక వారి ఇష్టానుసారం ట్యాబ్‌లను వాడడంతో ఉపాధ్యాయులు చాలా సమస్యలను ఎదుర్కొన్నారు. అయితే 2023లో ఇచ్చే ట్యాబ్‌లలో సిలబస్‌కి సంబంధించిన కంటెంట్‌తో ఐదు యాప్‌లు మాత్రమే ఉంటాయని 'అంతకు మించి' చూడడం సాధ్యం కాదని చెప్పారు. కానీ ఓ విద్యార్థి ఆ మాటలు అంత వాస్తవాలు కాదని తేల్చాడు. ఈ ట్యాబ్‌లలో స్నాప్‌షాట్ వంటి యాప్ ఉందని, దానిద్వారా యూట్యూబ్, ఇన్‌స్టాగ్రామ్ వంటి వాటిలోకి సులభంగా వెళ్లొచ్చని ఉపాధ్యాయుడికి చేసి చూపించాడు. దీంతో ట్యాబ్‌లు, ఫ్లాట్ ప్యానల్స్ వల్ల పిల్లల అభ్యసన సామర్థ్యం మెరుగుపడడం మాటెలావున్నా అయోమయం, గందరగోళానికి గురిచేసింది. గతంలో క్లాస్‌లోకి ఉపాధ్యాయుడు వచ్చి సుమారు 45 నిమిషాలపాటు సాగే పిరియడ్‌లో బ్లాక్‌బోర్డుపై రాస్తూ పాఠాలు బోధించేవారు. పిల్లల సందేహాలను అక్కడికక్కడే విశ్లేషణ, ఉదాహరణలతో నివృత్తి చేసేవారు. నోట్‌బుక్స్, వర్క్‌బుక్స్ పరిశీలించేవారు. కానీ ఈ ప్రభుత్వం వచ్చాక అంతా గజిబిజిగా మారిపోయింది. ఉపాధ్యాయులకు అసలు బోధనా సమయమే ఉండకపోగా.. ఏమి బుర్రకెక్కుతుందో కూడా తెలియని పరిస్థితుల్లోకి విద్యార్థి జారుకున్నాడు. బోధనా సమయం దొరికితే ఉపాధ్యాయులు సంబురపడే దుస్థితికి ప్రభుత్వ పాఠశాలలను వైసీపీ పాలకులు తీసుకొచ్చారు. ఉదయం పాఠశాలకు వచ్చిన దగ్గర నుంచీ 30కిపైగా రిజిస్టర్లు, 25కిపైగా యాప్‌లలో సమాచారం నిక్షిప్తం చేయడం, టాయిలెట్లతోసహా ఫొటోలు అప్‌లోడ్ చేయడంతోనే సమయం సరిపోయేది. వాటికితోడు మీటింగులు మిగతా సమయాన్ని తినేస్తుండేవి. ఇలా ఉపాధ్యాయులు నానాతంటాలూ పడుతుంటే.. ఈ ట్యాబ్‌ల గోల వారిని తీవ్ర మానసిక ఒత్తిడికి గురిచేసింది. విద్యార్థికి పాఠాలు బోధించిన తర్వాత.. నోట్‌బుక్‌లు, వర్క్‌బుక్‌లు చెక్‌చేసి ఆపై మళ్లీ ట్యాబ్‌లలో వాళ్లు ఏమి చేశారు, చేస్తున్నారు, చూస్తున్నారు అనే విషయాలు గమనించి, పరిశీలించడానికి సమయం దొరక్క ఉపాధ్యాయులు ఇబ్బందిపడ్డారు. అసలు విద్యార్థికి అభ్యసన సామర్థ్యం ఎంత పెరిగిందనే విషయం వదిలేసి.. ట్యాబ్‌ను రోజూ చూడాలని ఒత్తిడి చేయడం మరింత ఆందోళనకు దారితీసింది. ఇక ట్యాబ్‌లు, ఫ్లాట్‌ప్యానల్స్‌కి ఏపీ ఫైబర్ నెట్ ద్వారా నెట్ సదుపాయం కల్పించారు. అయితే సరిగా నెట్ పనిచేయకపోవడంతో చాలాచోట్ల ప్రధానోపాధ్యాయులు వారి సొంత డబ్బులతో లేదా ఉపాధ్యాయులంతా తలాకొంత డబ్బులు వేసుకొని ఎయిర్‌టెల్, జియో, ఐడియా వైఫై ఏర్పాటు చేసుకున్నారు. నెట్ సమస్య వస్తే ఏపీ ఫైబర్‌నెట్ వాళ్లు ఆలస్యంగా స్పందిస్తున్నారని, ఆ సమయంలో విద్యార్థులకు బోధించడం ఇబ్బందిగా ఉండేది. పైగా నెట్ వేగం నెమ్మదిగా ఉండడంతో బఫరింగ్‌కి ఎక్కువ సమయం పట్టేది. ఇక విద్యార్థి బడి నుంచి ఇంటికెళ్లాక ట్యాబ్‌లకు వారి సొంత మార్గంలో(హాట్‌స్పాట్ తదితర) నెట్ ఏర్పాటు చేసుకోవాల్సి ఉంటుంది. ఇలా ట్యాబ్‌లకు పిల్లలు అతుక్కుపోవడం కొత్త సమస్యగా మారింది.



ట్యాబ్‌లతో సందడి.. విద్యార్థుల సామర్థ్యం పెంచే విద్యాబోధన కరువు

నిధులు ఇవ్వకుండా నాడు-నేడు పనులెలా..

నాడు-నేడు అంటూ వందల కోట్ల రూపాయల ప్రజాధనంతో పాఠశాలల మరమ్మతు పనులను చేపట్టారు. ఈ పనులు అంతం కాదిది, ఆరంభం అనే చందంగా కొనసా...గుతున్నాయి. రెండో దశ 2021 ఆగస్టు 16న మొదలు పెట్టారు. కానీ చాలా పాఠశాలల్లో కిటికీలు కూడా అమర్చలేని దుస్థితిలో పనులు కొట్టుమిట్టాడుతున్నాయి. ఇలా అస్తవ్యస్త పనులు లేదా మధ్యస్తంగా నిలిచిపోయిన నిర్మాణాల వద్ద మెటీరియల్ అడ్డంగా ఉండడంతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. పాఠశాలలు మొదలైన కొద్ది రోజులకే వర్షాకాలం మొదలవుతుంది. దాంతో ప్రతి ఏడాదీ విద్యార్థులు నరకయాతన పడుతున్నారు. ఈ ఏడాది జూన్ 12 నుంచి పాఠశాలలను పునఃప్రారంభిస్తారు. కానీ ఆ రోజుకూ పనులు పూర్తయ్యే తీరు కానరావడం లేదు. ప్రహరీ, ఎలక్ట్రికల్, ఫ్లోరింగ్ ఇలా చాలా పనులు పూర్తి కాలేదు. నాడు-నేడు పనుల విషయంలో అధికారులు తీవ్రంగా మండిపడుతున్నారు. మెటీరియల్ అంతా సెంట్రల్ ఆఫీసు నుంచే సమకూర్చుకోవాల్సి ఉంటుంది. అయా పాఠశాలల నుంచి ఇండెంట్ పెడితే మెటీరియల్ వస్తుంది. కానీ మెటీరియల్ పంపించకుండా పనులు పూర్తి కావాలంటూ స్థానిక అధికారులపై ఉన్నతాధికారులు ఒత్తిడి తీసుకొస్తుండడం చోద్యంగా ఉందంటున్నారు. ప్రభుత్వ కక్ర పెత్తనానికి ఇదే ఉదాహరణగా చూపుతున్నారు. చాలాచోట్ల కాంట్రాక్టర్లకు బిల్లులు చెల్లించకపోవడంతో నిర్మాణ పనులు నిలిచిపోయాయి.

చివరకు సాధించిందేమిటో..

వైసీపీ పాలకులు అర్భాటాలకు నిధులు ఖర్చు చేశారని విద్యాశాఖ ప్రిన్సిపల్ కార్యదర్శి ప్రవీణ్ మాటలతో స్పష్టమవుతోంది. ఆన్‌లైన్ విధానంలో నిర్వహించి 'ఫ్రమ్ ద డెస్క్ ఆఫ్ ది ప్రిన్సిపల్ సెక్రటరీ' కార్యక్రమంలో ప్రవీణ్‌ప్రకాశ్ సోమవారం మాట్లాడుతూ.. పదో తరగతిలో ప్రైవేటు విద్యార్థులు సగటున 479 మార్కులు సాధిస్తే ప్రభుత్వ విద్యార్థులు 358 మార్కులే సాధించారు. యావరేజ్‌గా ఉండే ప్రభుత్వ పాఠశాలల్లోని విద్యార్థులు సగటున 371 మార్కులు మాత్రమే సాధిస్తే ప్రైవేటులో 499 వచ్చాయి. బాగా చదువుకొనే విద్యార్థుల విషయానికొస్తే ప్రభుత్వ బడుల్లో 385 మార్కులు మాత్రమే రాగా.. ప్రైవేటులో ఏకంగా 554 మార్కులు సాధించారని ప్రవీణ్ వెల్లడించారు. అయితే జగన్ ప్రభుత్వం ఐదేళ్లలో చేసిన హంగామా విద్యార్థుల అభ్యసన సామర్థ్యాన్ని ఏ మాత్రమూ పెంచలేకపోయిందనే నిజాన్ని దాచేసి ఇళ్లలో అకడమిక్ వాతావరణం ఉండడం లేదని కొత్త వాదనను తెరపైకి తీసుకురావడం గమనార్హం. ఈ విధంగా తల్లిదండ్రులపైకి నెపాన్ని నెట్టేసే ప్రయత్నం చేస్తున్నారు. అన్నట్టు ఇంటర్మీడియట్ విద్యార్థులకు వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచీ ఉచిత పాఠ్యపుస్తకాలను ఇవ్వడం లేదు. పాత విద్యార్థుల పుస్తకాలను జాగ్రత్త చేసి కొత్త విద్యార్థులకు అందజేయడం, వారు కళాశాలలోనే చదువుకొని ఆ పుస్తకాలను అక్కడే వదిలివెళ్లాల్సిన దౌర్భల్యాన్ని జగన్ తీసుకొచ్చారు. ఐదేళ్లలో టీచర్ల భర్తీని మరిచిపోవడాన్ని రహస్యంగా ఉంచారు. మెగా డీఎస్సీ పేరుతో ఆశపెట్టి, చివరకు ఉపాధ్యాయ పోస్టుల భర్తీని చేయకపోవడం వల్ల నిరుద్యోగులు తీవ్రంగా నష్టపోయారు.



అంత్యక్రియలు నిర్వహిస్తున్న కృష్ణబాబు కుమార్తె, ఆయన సోదరుడు అచ్చిబాబు తదితరులు

అశ్రునయనాలతో కృష్ణబాబుకు వీడ్కోలు

- స్వగ్రామం దొమ్మేరులో అంత్యక్రియలు
- తెలుగు రాష్ట్రాల నుంచి తరలివచ్చిన మిత్రులు, మంత్రులు, నేతలు
- తెలంగాణ మంత్రి తుమ్మల, ఏపీ మంత్రి వనితతోపాటు ఆనం, అయ్యన్న, నన్నపనేని రాజకుమారి, వద్దే శోభనాద్రీశ్వరరావు తదితరుల రాక
- ఆయన లేనిలోటు తీరనిదంటూ ప్రముఖుల నివాళులు

- 7వ







పుష్కరఘాట్ వద్ద పోలీసులు, కేంద్ర బలగాలు, ఫైర్ సర్వీసు సిబ్బంది మాక్ డ్రిల్ దృశ్యాలు

పోలీసుల మాక్ డ్రిల్

ప్రతి క్షణం అప్రమత్తంగా ఉన్నాం

శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే జైలుకే: ఎస్పీ జగదీశ్

రాజమహేంద్రవరం, మే 22(ఆంధ్రజ్యోతి): జిల్లాలో భద్రతాపరంగా ప్రతిక్షణం అప్రమత్తంగా ఉన్నామని, శాంతిభద్రతలకు విఘాతం కలిగించే వ్యక్తులు జైలుకు వెళ్లక తప్పదని ఎస్పీ జగదీశ్ హెచ్చరించారు. ఎన్నికల కౌంటింగ్ నేపథ్యంలో అడిషనల్ ఎస్పీలు ఎస్ఆర్ రాజశేఖర్‌రాజు, ఎల్.చెంచిరెడ్డి, డీఎస్పీ అంబికాప్రసాద్ పర్యవేక్షణలో పుష్కరఘాట్ వద్ద పోలీసులు, కేంద్ర సాయుధ బలగాలు, ఫైర్ సర్వీసు సిబ్బంది మాక్ డ్రిల్ నిర్వహించారు. అకస్మాత్తుగా ఏదైనా అవాంఛనీయ సంఘటన జరగడం, హింస చెలరేగడం వంటి సందర్భాల్లో తీసుకొనే చర్యలను ప్రదర్శించారు. గుంపులను చెదరగొట్టడం, సాధారణ ప్రజానీకానికి ఎలాంటి ఇబ్బంది కలగకుండా చర్యలు తీసుకోవడం, పరిస్థితిని అదుపులోకి తీసుకురావడానికి మేజిస్ట్రేటు అనుమతితో టియర్ గ్యాస్, ప్లాస్టిక్ బుల్లెట్లు ప్రయోగించడం, సిబ్బంది తమను తాము రక్షించుకుంటూ లాఠీచార్జి చేయడం, ఫైర్ ఇంజన్లను ఉపయోగించడం, క్షతగాత్రులను ఆస్పత్రికి తరలింపు, ఫైరింగ్ ఎలాంటి పరిస్థితుల్లో చేస్తారనే వాటిని డెమో ద్వారా చూపించి ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ విధ్వంసాలకు ప్రయత్నించే అల్లరి మూకలను అణచివేయడానికి, అత్యవసర సమయంలో పరిస్థితులను అదుపులోకి తీసుకురావడానికి ప్రత్యేకటీంలకు అవసరమైన తర్ఫీదునిచ్చి విధులు అప్పగించామన్నారు. అసాంఘిక వ్యక్తుల కదలికలు, అనుమానాస్పద ప్రదేశాలపై ప్రత్యేక నిఘా పెట్టామన్నారు. ప్రశాంత వాతావరణంలో కౌంటింగ్ పూర్తయ్యేలా, తర్వాత కూడా హింస చెలరేగకుండా చర్యలు తీసుకున్నామన్నారు. ఏదైనా అవాంఛనీయ ఘటన జరిగినా అక్కడ ఉన్న ప్రజలు సంయమనం పాటించాలన్నారు. ఘటన మితిమీరే విధంగా ఎవరు ప్రయత్నించినా, రెచ్చగొట్టే విధంగా ప్రవర్తించినా నేరం కిందకే వస్తుందన్నారు. అలాంటి వాళ్లు కఠిన చర్యలు ఎదుర్కోక తప్పదన్నారు. ఎన్నికల కేసుల్లో నమోదైతే జీవితం పాడయినట్లేనని, అందువల్ల యువత గొడవలు, అల్లర్లకు దూరంగా ఉండాలని అడిషనల్ ఎస్పీలు రాజశేఖర్‌రాజు, చెంచిరెడ్డి, డీఎస్పీ అంబికాప్రసాద్ పేర్కొన్నారు. తల్లిదండ్రులు లేదా సంరక్షకులూ తమ ఇంట్లోని యువతను గమనిస్తూ ఉండాలన్నారు. ఏదైనా ఇబ్బందికర పరిస్థితులకు కారణమవుతారని అనుమానం కలిగితే పోలీసులకు సమాచారం అందించాలన్నారు. అవసరమైతే వివరాలు గోప్యంగా ఉంచుతామన్నారు. కార్యక్రమంలో శసస్త్ర సీమాబల్ (ఎస్ఎస్‌బీ) అసిస్టెంట్ కమాండెంట్ గజేంద్ర, డీఎస్పీలు, సీఐలు పాల్గొన్నారు.




మాక్ డ్రిల్‌లో భాగంగా క్షతగాత్రులను తరలిస్తున్న రక్షక బృందాలు

రేపటి నుంచి పదో తరగతి, ఇంటర్ సప్లిమెంటరీ, డీఈఈ సెట్ పరీక్షలు

రాజమహేంద్రవరం, మే22(ఆంధ్రజ్యోతి): ఈనెల 24వ తేదీ శుక్రవారం నుంచి నిర్వహించనున్న పదో తరగతి, ఇంటర్మీడియట్ సప్లిమెంటరీ, డీఈఈసెట్ పరీక్షలకు అన్ని ఏర్పాట్లు పూర్తిచేశామని డీఆర్వో జి.నరసింహులు తెలిపారు. జూన్ 1 వరకూ ఇంటర్ సప్లిమెంటరీ పరీక్షలు జరుగుతాయన్నారు. ఈ మేరకు విద్య, రెవెన్యూ, పోలీస్, విద్యుత్, వైద్యారోగ్య, మునిసిపల్, ఆర్టీసీ, పోస్టల్ తదితర శాఖల అధికారులతో కలెక్టరేట్‌లో బుధవారం ఆయన సమీక్ష చేశారు. అన్ని శాఖలూ పూర్తి సమన్వయంతో పనిచేయాలని డీఆర్వో ఆదేశించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డీఈఈసెట్ పరీక్ష రాజీవ్‌గాంధీ గ్రూప్ ఆఫ్ ఇనిస్టిట్యూషన్స్ కళాశాలలో ఉదయం 10 గంటల నుంచి 12.30 గంటల వరకూ జరుగుతుందన్నారు. 539 మంది అభ్యర్థులు హాజరు కానున్నారని పేర్కొన్నారు. 3వ తేదీ వరకూ నిర్వహించే పదో తరగతి సప్లిమెంటరీ పరీక్షలకు 44 కేంద్రాల్లో 9,230 మంది విద్యార్థులు హాజరవుతారని చెప్పారు. పరీక్షలు ఉదయం 9.30గంటల నుంచి మధ్యాహ్నం 12.45 గంటల వరకూ నిర్వహిస్తారన్నారు. ఇంటర్ సప్లిమెంటరీ పరీక్షలకు జిల్లాలోని ఐదు కేంద్రాల్లో 1,135 మంది విద్యార్థులు హాజరు కావాల్సి ఉందన్నారు. విద్యార్థులు హాల్ టికెట్, గుర్తింపుకార్డుతో పరీక్షకు గంట ముందు హాజరుకావాలన్నారు. పరీక్షా కేంద్రాల్లోకి ఎలాంటి ఎలక్ట్రానిక్ పరికరాలకు అనుమతి ఉండదన్నారు. వేసవి దృష్ట్యా పరీక్షా కేంద్రాల్లో తాగునీటితోపాటు పూర్తి మౌలిక సదుపాయాలు కల్పించామన్నారు. ఓపెన్ స్కూల్ విద్యార్థులకు పదో తరగతి, ఇంటర్ సప్లిమెంటరీ పరీక్షలు జూన్ 1 నుంచి 8 వరకూ జరుగుతాయని డీఈవో కె.వాసుదేవరావు పేర్కొన్నారు. కార్యక్రమంలో ఆర్ఐవో నరశింహులు తదితరులు పాల్గొన్నారు. కాగా పదో తరగతి సప్లిమెంటరీ టైం టేబుల్ ప్రకారం 24న తెలుగు, 25న హిందీ, 27న ఇంగ్లీష్, 28న లెక్కలు, 29న ఫిజికల్ సైన్సు, 30న బయోలాజికల్ సైన్సు, 31న సోషల్, 1న ఏఎస్ఎస్‌సీ పేపర్-1, 3న ఓఎస్ఎస్‌సీ పేపర్-2 ఉంటుంది. ఉదయం 9.30గంటల తర్వాత పరీక్షా కేంద్రంలోకి విద్యార్థులకు అనుమతి ఉండదు. హాల్‌టికెట్‌ని bse.ap.gov.in వెబ్‌సైటు నుంచి డౌన్‌లోడ్ చేసుకోవచ్చు.





వేమగిరి - కాకినాడ కెనాల్‌లో అనపర్తి వద్ద గుర్రపు డెక్కతో నిండిన ఎర్రకాలువ దృశ్యాలు

కాలువలు ఇలా.. సాగు సాగేదెలా?

- వేసవి పూర్తికావస్తున్నా కానరాని పంట కాలువల ఆధునికీకరణ
- గుర్రపు డెక్కతో నిండిన వేమగిరి - కాకినాడ కాలువ
- తొలకరికి కూడా డెల్టా రైతులు సాగునీటికి కటకట
- ఆక్రమణలు తొలగించి మరమ్మతులు చేపడితేనే నీటి పారుదల మెరుగు

అనపర్తి, మే 22: గోదావరి నదిపై కాటన్ మహాశయుడు ఆనకట్టను నిర్మించి లక్షలాది ఎకరాలకు సాగునీరు అందించి డెల్టా ప్రజలకు దైవంగా నిలిచారు. ఆయన ఆశయాలకు తూట్లు పొడుస్తూ పంట కాలువలను పరిరక్షించాల్సిన పాలకులు అటువైపు కన్నెత్తి చూడకపోవడంతో డెల్టా రైతులు సాగునీటి కోసం కటకటలాడాల్సిన పరిస్థితులు ఏర్పడుతున్నాయి. ముఖ్యంగా వేమగిరి- కాకినాడ ప్రధాన కాలువైన ఎర్రకాలువ దశాబ్దం పైబడి ఆధునికీకరణకు నోచుకోకపోవడంతో తొలకరి పంటకు కూడా నీరందని పరిస్థితి ఏర్పడింది. గత ఏడాది వర్షాలు సమృద్ధిగా ఉన్నప్పటికీ సాగునీరు సాగే పరిస్థితి లేక పంట పొలాలు బీటలు వారిన పరిస్థితి ఏర్పడింది. మండు వేసవిలో సైతం ఈ కాలువ తూటుకాడతో పచ్చదనంతో నిండుగా ఉందంటే పరిస్థితిని అర్థంచేసుకోవచ్చు. కాలువ ఆధునికీకరించకపోగా కలుషితమవుతున్న కాలువను, ఆక్రమణలకు గురవుతున్న కాలువ గట్లను కూడా పాలకులు కాపాడలేకపోవడం పరిస్థితికి అద్దం పడుతుంది. ప్రధాన కాలువ పరిస్థితి ఇలా ఉంటే పిల్ల కాలువల పరిస్థితి మరీ అధ్వానంగా మారింది. రైతులు చందాలు వేసుకుని ప్రతిఏటా పూడిక తీయించకపోతే పంటలు చేతికి అందే పరిస్థితి లేకుండాపోయింది. ద్వారపూడి నుంచి బిక్కవోలు వరకు కాలువ పొడవునా తూటుకాడ పెరిగిపోవడంతో కాలువలకు నీరు వదలిపెట్టినా నీరు అందే పరిస్థితి ఉండదని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కాలువలో పెరుగుతున్న తూటుకాడకు తోడుగా కాలువ గట్ల వెంబడి ఆక్రమణదారులు ఏర్పాటుచేసుకున్న దుకాణాల వ్యర్థాలతో కాలువలు పూర్తిగా మూసుకుపోతున్నాయి. అనపర్తి ప్రాంతంలోనే ఎర్రకాలువ గట్టుపై వందకుపైగా ఆక్రమణలు ఉండడమే దీనికి ఉదాహరణగా నిలుస్తుంది. అంతేకాకుండా చిరు వ్యాపారులు ఖాళీ కొబ్బరిబొండాలు, ముంజులు తీసిన తాటి వ్యర్థాలు రాత్రి సమయంలో కాలువలో వేయడం, అంతేకాకుండా చికెన్ దుకాణాల నుంచి వచ్చిన వ్యర్థాలను సైతం కాలువలో వేయడంతో కాలువ కలుషితంగా మారుతోందని పలువురు ఆవేదన వ్యక్తంచేస్తున్నారు. కాలువల ఆధునికీకరణ పనుల మాట వైసీపీ ప్రభుత్వం ఎప్పుడో గాలికి వదిలేసింది. కనీసం కాలువలు వదిలిపెట్టేందుకు సమయం ఉన్నందున ఉపాధి హామీ పథకం ద్వారానైనా కాలువలో పేరుకుపోయిన గుర్రపు డెక్కను తొలగించే ఏర్పాటుచేయాలని.. లేకుంటే సాగునీరు అందక పంట పొలాలు ఎండిపోవడం ఖాయమని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తొలకరి పంట సాగు సమయంలోనే నీటి కోసం పాట్లు పడాల్సిన దుస్థితి కూడా ఎదురవుతోందని, ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి ఉపాధి హామీ పథకం ద్వారా గుర్రపు డెక్కను తొలగించి సాగుకు మార్గం సుగమం చేయాలని రైతులు ముక్తకంఠంతో కోరుతున్నారు.

గోదావరికి మహా నీరాజనం

కొవ్వూరు, మే 22 : వైశాఖ పౌర్ణమిని పురస్కరించుకుని బుధవారం ప్రదోష కాలంలో అఖండ గోదావరిమాతకు 224వ మాసోత్సవ మహా నీరాజనం అందజేశారు. కొవ్వూరు గోదావరి నీరాజన సమితి అధ్యక్షుడు కలిగొట్ల కృష్ణారావు ఆధ్వర్యంలో గోష్పాదక్షేత్రంలోని ప్రధాన స్నానఘట్టంలో ఉన్న గోదావరిమాత ఆలయంలో బుధవారం సాయంత్రం అష్టోత్తర శత కుంకుమార్చనలు నిర్వహించారు. అనంతరం అఖండ గౌతమీ గోదావరిమాతకు (గోదారమ్మకు) మహానీరాజనం, దీపోత్సవం సమర్పించారు. పట్టణ, పరిసర ప్రాంతాలకు చెందిన భక్తులు అధికసంఖ్యలో పాల్గొన్నారు.

మదనగోపాలస్వామికి పుష్పయాగోత్సవం



నిడదవోలు మదనగోపాలస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్న పండితులు

నిడదవోలు, మే 22: నిడదవోలు పట్టణంలో ఉన్న రుక్మిణి సత్యభామా సమేత మదనగోపాలస్వామికి కల్యాణ మహోత్సవంలో భాగంగా బుధవారం ఆలయ అర్చకుడు జి.దుర్గాప్రసాదాచార్యులు ఆధ్వర్యంలో స్వామి అమ్మవార్లకు పుష్పయాగోత్సవం పవళింపు సేవ నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి అమ్మవార్లను దర్శించుకుని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.

హిందూ ధర్మ పరిరక్షణకోసం

కశ్మీరు నుంచి కన్యాకుమారికి పాదయాత్ర



శివకరణ్ సింగ్‌కు స్వాగతం పలుకుతున్న నిడదవోలుకు చెందిన ఆర్.ఎస్.ఎస్ కార్యకర్తలు

నిడదవోలు, మే 22 : హిందూ ధర్మ పరిరక్షణ కోసం యువతలో దేశభక్తిని పెంపొందించేందుకు కాశ్మీరు నుంచి కన్యాకుమారి వరకు పాదయాత్ర చేస్తున్న ఆర్.ఎస్.ఎస్.కు చెందిన శివకరణ్‌సింగ్ బుధవారం నిడదవోలుకు చేరు కున్నారు. నిడదవోలు మండలం గోపవరం వద్ద కరణ్‌సింగ్‌కు ఆర్.ఎస్.ఎస్‌కు చెందిన వేదుల జనార్ధనరావు, పూర్వపు ఏబీవీపీ రాష్ట్ర జాయింట్ సెక్రెటరీ అనూష, రాజోలు బాలసుబ్రహ్మణ్యశర్మ, సుబ్బారాయుడు, రామారావు తదితర్లు ఘనస్వాగతం పలికారు. అనంతరం శివకరణ్‌సింగ్ విలేకర్లతో మాట్లాడుతూ ఉత్తరప్రదేశ్‌లోని పత్తేపూర్ జిల్లాకు చెందిన తాను మార్చి 25, 2022న కాశ్మీరు నుంచి పాదయాత్ర ప్రారంభించానని అన్నారు. సుమారు ఇప్పటివరకు 14 వేల కిలోమీటర్లు పాదయాత్ర చేశానని అన్నారు. దేశంలో హిందూధర్మ పరిరక్షణకోసం జవానులు, రైతులు సంక్షేమం కోసం దేశ అభివృద్ధి ఆకాంక్షిస్తూ పాదయాత్ర చేస్తున్నానని అన్నారు. కాళ్లకు చెప్పులు కూడా లేకుండా ఎండా వానలను లెక్కచేయకుండా యువతను చైతన్య పరుస్తూ ఈ పాదయాత్ర సాగిస్తున్నానని అన్నారు. కన్యాకుమారి చేరుకుని అటు నుంచి రామేశ్వరం చేరుకోవడంతో తన పాదయాత్ర ముగుస్తుందన్నారు.

రెండు కార్లు ఢీ: ఇద్దరికి తీవ్రగాయాలు



రోడ్డు ప్రమాదంలో నుజ్జునుజ్జైన కారు

గోపాలపురం, మే 22: ఎదురెదురుగా వస్తున్న రెండుకార్లు ఢీకొన్న సంఘటనలో ఒక కారు నుజ్జునుజ్జయి మరో కారు పంటబోదిలో తిరగబడిన సంఘటన మండలంలోని కరిచర్లగూడెం, గోపాలపురం గ్రామాల మధ్య జాతీయ రహదారిపై బుధవారం సాయంత్రం చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం గోపాలపురం వైపు నుంచి కొయ్యలగూడెం గ్రా మానికి చెందిన ఇల్లిన సోమరాజు తన కుటుంబ సభ్యులతో కలిసి రాజమండ్రి వెళ్లి తిరిగి వస్తుండగా కొయ్యలగూడెం వైపు నుంచి వస్తున్న కారు ఒకదానికి ఒకటి ఎదురెదురుగా ఢీకొన్నాయన్నారు. ఈ సంఘటనలో కొయ్యలగూడెం వైపు నుంచి వస్తున్న కారు పంటబోదెలో బోర్లాపడగా ఇల్లిన సోమరాజుతో పాటు అతని భార్యకు తీవ్ర గాయాలయ్యాయి. స్థానికులు ఇచ్చిన సమాచారంతో 108వాహనంలో క్షతగాత్రులను గోపాలపురం సామాజిక ఆరోగ్య కేంద్రానికి తరలించారు. ఈ ప్రమాదంలో ఎటువంటి ప్రాణనష్టం జరగ లేదన్నారు.

వృథాగా పోతున్న తాగునీరు

- మంచినీటి ట్యాంకు వద్ద బట్టలు ఉతుకుతున్న మహిళలు
- పట్టించుకోని అధికారులు



కరిచర్లగూడెంలో మంచినీటి ట్యాంకు వద్ద బట్టలు ఉతుకుతున్న మహిళలు

గోపాలపురం, మే 22: తాగునీటిని వృథా చేయరాదని వేసవిలో తాగునీటి సరఫరా పట్ల అప్రమత్తంగా ఉండా లంటూ అధికారులు చేస్తున్న ప్రకటనలో క్షేత్ర స్థాయిలో అమలుకు ఆమడదూరంలో నిలిచాయి. ఒక పక్క వేసవి మండుటెండలు, మరోపక్క విద్యుత్ కోతలతో తాగునీటి కోసం తహతహలాడుతున్న తరుణంలో కరిచర్లగూ డెంలోని చిన్నతరహా మంచినీటి సరఫరా ట్యాంకువద్ద కొందరు మహిళలు తనకేమీ పట్టనట్లు తాగునీటిని వృథా చేస్తూ బట్టలు ఉతుకుతున్నారు. నీరు, పారిశుధ్య విభాగపు అధికారుల పర్యవేక్షణ లోపమో, పంచాయతీ పాలకులు, సిబ్బంది నిర్లక్ష్యమో కాని ఈ గ్రామంలో ఈ మంచినీటి కేంద్రంవద్ద నిత్యం ఏదో ఒకపూట ఇదే తరహాలో మహిళలు తాగునీటిని వృథా చేసి బట్టలు ఉతుకుతుంటారు. అధికారులు స్పందించి తాగునీటి వృథాను అరికట్టాల్సిందిగా గ్రామస్థులు కోరుతున్నారు.

లెప్రసీ కాలనీలో

నిత్యావసరాల పంపిణీ

తాళ్లపూడి, మే 22: తాళ్లపూడి నందన ఫౌండేషన్ సంస్థ ఆధ్వర్యంలో గోపాలపురం లెప్రసీ కాలనీవాసులకు నిత్యావసర వస్తువులు అందించారు. ప్రక్కిలంక గ్రామ సర్పంచ్ యాళ్ల స్వప్న నాన్నమ్మ జ్ఞాపకార్థం పేదలకు సహాయం చేయాలన్న ధాతృత్వంతో ఆమె ఈ కార్యక్రమాన్ని చేపట్టారని సంస్థ అధ్యక్షుడు ఎస్‌కె ఆలీ తెలిపారు. కార్యక్రమంలో సంస్థ సభ్యులు దేవరపల్లి రవి, కొడమంచిలి చంద్ర శేఖర్ పాల్గొన్నారు.



లెప్రసీ కాలనీలో నిత్యావసర వస్తువులు పంపిణీ చేస్తున్న నందన ఫౌండేషన్ సభ్యులు

నేడు అన్నమాచార్య జయంతి వేడుక

రాజమహేంద్రవరం అర్బన్, మే 22 : తాళ్లపాక అన్నమాచార్య 616వ జయంతి వేడుక ఈనెల 23వ తేదీ గురువారం రాజమహేంద్రవరం గోకవరం బస్టాండు సమీపంలోని ఎస్ పీ బాలు స్మారక సంగీత మందిరం (డాక్టర్ కంటే వీరన్న చౌదరి (క్రాంతి నర్సింగ్ హోం) వద్ద నిర్వహిస్తున్నట్లు రాకా సాంస్కృతిక సంస్థ అధ్యక్ష కార్యదర్శులు డాక్టర్ కంటే వీరన్న చౌదరి, జీవీ రమణ ఒక ప్రకటనలో తెలిపారు. తెలుగు పదానికి జన్మదినం పేరుతో సాయంత్రం 4.30 గంటలకు ప్రారంభమయ్యే ఈ కార్యక్రమానికి అందరూ ఆహ్వానితులేనని వారు పేర్కొన్నారు.

యాంత్రీకరణతో తగ్గుతున్న పెట్టుబడి

- వ్యవసాయ కళాశాల అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ సాయి గంగాధరరావు



దొమ్మేరులో రైతులకు అవగాహన కల్పిస్తున్న అసిస్టెంట్ ప్రొఫెసర్ సాయి గంగధరరావు

కొవ్వూరు, మే 22: వ్యవసాయ సాగులో యాంత్రీకరణ పరికరాల వినియోగంతో రైతులు పెట్టుబడి ఖర్చు తగ్గించుకోవచ్చునని రాజమహేంద్రవరం వ్యవసాయ కళాశాల అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ డి.సాయిగంగాధరరావు అన్నారు. కొవ్వూరు మండలం దొమ్మేరులో అచార్య ఎన్‌జీ రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం, వ్యవసాయ కళాశాల అసోసియేట్ డీన్ డా.కె.వి.రమణమూర్తి ఆధ్వ ర్యంలో బుధవారం జాతీయ సేవాపథకం కార్యక్రమాన్ని నిర్వహించారు. వ్యవసాయ సాగులో యాంత్రీకరణ ప్రాముఖ్యం, ఎలుకల నివారణకై తీసుకోవాల్సిన యాజమాన్య పద్ధతులపై రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు. అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ డి.సా యి గంగాధరరావు మాట్లాడుతూ యాంత్రీకరణ వలన సాగులో పెట్టుబడి ఖర్చు తగ్గుతుందన్నారు. మూడు లేక నాలుగు సంవత్సరాల కొకసారి సబ్ సాయిలర్‌తో నేలను దున్నడం వలన నేలలో ఉన్న పోషకాలు ఉపరితలంలోకి చేరి మొక్కకు అందుతాయన్నారు. మొక్కల వేరు వ్యవస్థ బాగా అభివృద్ధి చెందుతుందన్నారు. యాంత్రీకరణ పరికరాల ప్రదర్శన ఏర్పాటుచేసి వాటి పనితీరును వివరించారు. డాక్టర్ డి.అనూష ఎలుకల నివారణకై విషపు ఎర తయారుచేసే విధానాన్ని రైతులకు వివరించారు. విషపు ఎర తయారుచేసి చూపించారు. ఎలుకలు సమగ్ర నివారణకై రైతులు సామూహిక విధానాలను అవలంబించాలన్నారు. కార్యక్రమంలో ఎన్.ఎస్.ఎస్ అధికారులు డాక్టర్ కె.దక్షిణామూర్తి, డాక్టర్ సి.హెచ్. సునీత, డాక్టర్ కె.రవికుమార్, గ్రామస్తులు, రైతులు, వ్యవసాయ కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు.

కృష్ణబాబు మృతికి పారిశుధ్య కార్మికుల సంతాపం



కృష్ణబాబు మృతికి సంతాపం తెలుపుతున్న మున్సిపల్ పారిశుధ్య కార్మికులు



మాజీ ఎమ్మెల్యే కృష్ణబాబు భౌతికకాయానికి నివాళులర్పిస్తున్న ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి కందుల దుర్గేష్

కొవ్వూరు, మే 22 : కొవ్వూరు మాజీ ఎమ్మెల్యే పెండ్యాల వెంకట కృష్ణారావు (కృష్ణబాబు) మృతిపై కొవ్వూరు మున్సిపల్ ఔట్‌సోర్సింగ్ కార్మికులు సంతాపం తెలిపారు. బుధవారం కొవ్వూరు పట్టణంలో మౌనం పాటించి నివాళులు అర్పించారు. పలువురు కార్మికులు మాట్లాడుతూ నియోజకవర్గంలో 5 సార్లు టీడీపీ ఎమ్మెల్యేగా ఎన్నికై నాలుగు దశాబ్దాల పాటు నియోజకవర్గ అభివృద్ధికి అహర్నిశలు శ్రమిస్తూ, బడుగు బలహీనవర్గాల అభ్యున్నతికి కృషి చేశారన్నారు. పేద ప్రజలకు సహాయ సహకారాలు అందజేస్తూ ప్రజలలో మమేకమయ్యారన్నారు. పట్టణంలో నందమూరు జంక్షన్ నుంచి హోలి ఏంజిల్స్ స్కూల్ బైపాస్, మెరకవీధి పెట్రోల్‌బంకు నుంచి 2వ వార్డు మీదుగా రాజీవ్‌కాలనీకి బైపాస్‌రోడ్, గోదావరి ఏటిగట్టుపై బండ్ సుందరీకరణ పార్క్ వంటి ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలకు స్వీకారం చుట్టారన్నారు. కృష్ణబాబు మృతితో పారిశుధ్య కార్మికులు శోకసంద్రంలో మునిగిపోయారన్నారు. ఈ కార్యక్రమంలో కార్మిక సంఘం నాయకులు ఆర్.అప్పారావు, పి.గురునాధం, మాండ్రు సుధీర్, మీసాల కిషోర్, మాగంటి మాధవరావు, అల్లం విజయకుమార్, మీసాల గోపి, నరేంద్ర, కసింకోట దుర్గాప్రసాద్, అల్లం వాణిపూర్ణ, తదితరులు పాల్గొన్నారు. కృష్ణబాబు మృతికి సంతాపంగా కొవ్వూరు పట్టణంలో వ్యాపార సంస్థల నిర్వాహకులు స్వచ్ఛందంగా తమ దుకాణాలను మూసివేసి బంద్ నిర్వహించారు.

మాజీ ఎమ్మెల్యే కృష్ణబాబుకు నివాళులర్పించిన కందుల

నిడదవోలు, మే 22: కొవ్వూరు నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే పెండ్యాల వెంకటకృష్ణారావు(కృష్ణబాబు) భౌతికకాయానికి బుధవారం దొమ్మేరులో నిడదవోలు నియోజకవర్గ ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి కందుల దుర్గేష్ నివాళులు అర్పించారు. పెండ్యాల వెంకటకృష్ణారావు కుటుంబ సభ్యులను పరామర్శించారు.

ఎలక్ట్రికల్ కార్

రీచార్జ్ షెడ్ టాప్ లేచిపోయింది

- ఎండకు ఎండి వానకు తడుస్తున్న రీచార్జ్ మిషన్లు



ఎలక్ట్రికల్ కారు రీచార్జ్ షెడ్డు టాప్ లేచిపోయి ఉన్న దృశ్యం

రాజమహేంద్రవరం సిటీ, మే 22: రాజమహేంద్రవరం నగరపాలక సంస్థ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఎలక్ట్రికల్ కార్ రీచార్జ్ బంక్ షెడ్డు ఇటీవల వచ్చిన గాలి వానలకు టాప్ లేచిపోయింది. దానిని అధికారులు పెద్దగా పట్టించుకోకపోవడంతో అది లక్షలు ఖర్చుచేసి కొనుగోలు చేసిన రీచార్జ్ మిషనరీ (ఎలక్ట్రికల్ పాయింట్స్) ఎండకు ఎండి వానకు తడుస్తున్నాయి. నగరపాలక సంస్థ పొల్యూషన్ కంట్రోల్‌లో భాగంగా నగరపాలక సంస్థ అధికారులకు ఎలక్ట్రీకల్ కార్లను గతంలో కేటాయించారు. అవి అధికారుల సేవలను ముగించుకుని నగరపాలక సంస్థ కార్యాల య ప్రాంగణంలో ఉన్న చార్జింగ్ పాయింట్‌కు డ్రైవర్లు తీసుకువచ్చి వాటికి చార్జింగ్ చేసి వినియోగిస్తుంటారు. దానికోసం సుమారు 200 గజాలా స్థలంలో చార్జింగ్ పాయింట్‌ను లక్షలు ఖర్చుచేసి షెడ్డు నిర్మించి ఏర్పాటు చేశారు. మోడ్రన్‌గా ఈ షెడ్డును ఏర్పాటు చేసినప్పుడు దాని పై కప్పుగా ఫైబర్ రెగ్జీనా షీట్‌ను అమర్చారు. వర్షం పడినప్పుడు ఇబ్బంది కలుగకుండా ఏర్పాటుచేశారు. దాని నాణ్యత పుణ్యామాంటూ ఇటీవల కురిసిన వర్షానికి, గాలికి అది పూర్తిగా దెబ్బతింది. వెంటనే స్పందించాల్సిన అధికారులు అలాగే వదిలేశారు. దీంతో అత్యధిక ఉష్ణోగ్రతలకు చార్జింగ్ పాయింట్ మిషనరీ ఎం డింది, వానలకు తడుతుస్తోంది. అధికారులలో చలనం రావడం లేదు. ఇలాగేవుంటే చార్జింగ్ పాయింట్ల్ కూడా తడిసి దెబ్బ తినే అవకాశం ఉంది.

జిల్లా ఓపెన్ మహిళల చదరంగం పోటీలు

రాజమహేంద్రవరం కల్చరల్ మే 21: తూర్పుగోదావరి జిల్లా చదరంగం సంఘం ఆధ్వర్యంలో జిల్లా ఓపెన్ మహిళల చదరంగం పోటీలు రాజమండ్రి, ది ఐరన్ అండ్ పెయింటర్స్ అసోసియేషన్ హాలులో నిర్వహిస్తున్నారు. ఈ పోటీలకు జిల్లా నలుమూలల నుంచి సుమారు 65మంది క్రీడాకారులు పాల్గొన్నారు. పురుషుల విభాగంలో గెలుపొందిన మొదటి నలుగురు విజేతలు విజయవాడలో ఈనెల 27 నుంచి 28 వరకు జరిగే పురుషుల రాష్ట్ర పోటీలకు మన జిల్లా తరఫున ప్రాతినిధ్యం వహిస్తారు. మహిళల విభాగంలో గెలుపొందిన మొదటి నలుగురు విజేతలు హిందుపూర్‌లో 25 నుంచి 26 వరకు జరిగే మహిళల రాష్ట్ర పోటీలు మన జిల్లా తరపున ప్రాతినిధ్యం వహిస్తారని జిల్లా చదరంగం సంఘం కార్యదర్శి జి.వి.కుమార్ తెలిపారు. ఓపెన్ విభాగంలో కె.భాస్కర సుశాంత్, వై.కళ్యాణ్ కుమార్, కె.సీతాసాగర్, ఐ.గోపి కృష్ణ, మహిళల విభాగంలో కరక అక్షయ, కొరుకొండ రష్మి, కోరుకొండ రిషిత్, టి.వి.ఎస్.కావ్యశ్రీ గెలుపొందారు. ఈ పోటీలలో గెలుపొందిన విజేతలకు వై.కళ్యాణ్‌కుమార్, ఆంధ్రా చెస్ అసోసియేషన్ సంయుక్త కార్యదర్శి జీ.వి. కుమార్ సంఘం కార్యదర్శి బత్తుల కృష్ణ, అసోసియేషన్ మెంబర్లు కుమార్ విత్తనాల, జి.వి.ఎస్.లక్ష్మి, జి.హేమచంద్రమౌళి బహుమతి ప్రదానం చేశారు.

స్కేటింగ్‌లో గోల్డ్ మెడలిస్టుకు ఎస్పీ అభినందనలు

రాజమహేంద్రవరం, మే 22(ఆంధ్రజ్యోతి): స్కేటింగ్‌లో గోల్డ్ మెడల్ సాధించిన చిన్నారిని ఎస్పీ జగదీశ్ అభినందించారు. ఆర్‌ఎస్ఎఫ్ఐ నేషనల్ స్కేటింగ్ ర్యాంకింగ్‌లో భాగంగా గోవాలో జరిగిన పోటీలో బంగారు పతకం సాధించిన రాజమహేంద్రవరానికి చెందిన కొండి లలిత్ వర్మను ఎస్పీ జగదీశ్ అభినందించారు. రింక్ 5 రోడ్ రేస్‌లో బంగారు పతకం, రింక్ 6లో రజిత పతకాన్ని లలిత్ సాధించాడు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ విద్యార్థులు చదువుతోపాటు క్రీడలపై కూడా దృష్టి సారించాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో కోచ్ కె.నాగబాబు, కె.లక్ష్మణ్, లలిత్ తల్లిదండ్రులు పాల్గొన్నారు.



గోల్డ్ మెడల్ సాధించిన లలిత్‌ను అభినందిస్తున్న ఎస్పీ జగదీశ్

కార్యకర్త మొక్కు చెల్లించిన నల్లమిల్లి

అనపర్తి, మే 22 : అనపర్తి నియోజకవర్గ ఎన్డీయే కూటమి అభ్యర్థిత్వంపై ఏర్పడిన సందిగ్ధతపై పెదపూడి మండలం గొల్లల మామిడాడకు చెందిన టీడీపీ నాయకుడు పబ్బినీడి గోవిందు మొక్కుకున్న మొక్కును ఎన్డీయే కూటమి బీజేపీ అభ్యర్థి నల్లమిల్లి రామకృష్ణారెడ్డి చెల్లించుకున్నారు. గ్రామానికి చెందిన గోవిందు ఎన్డీయే అభ్యర్థిత్వం నల్లమిల్లి రామకృష్ణారెడ్డి ఖరారైతే స్వామి వారికి 101 కొబ్బరికాయలు నల్లమిల్లి చేతుల మీదుగా చెల్లిస్తానని మొక్కుకున్నారు. దీంతో బుధవారం నల్లమిల్లి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కు చెల్లించుకున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ జుత్తుగ సూర్యకుమారి, ఎన్డీయే నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



గొల్లలమామిడాడలో వరసిద్ధి వినాయకుడిని దర్శించుకుంటున్న రామకృష్ణారెడ్డి



దేవరపల్లిలో ఆర్‌ఎం ఆదిశేషయ్యతో సమావేశమైన పొగాకు రైతు సంఘం నాయకులు

లోగ్రేడ్ పొగాకు

కొనుగోలు చేయాలి

- పొగాకు వేలం కేంద్రాల రైతు సంఘం నాయకులు డిమాండ్

దేవరపల్లి, మే 22: లోగ్రేడ్ పొగాకును కొనుగోలు చేయాలని ఎన్ఎల్ఎస్ ఏరియా ఐదు పొగాకు వేలం కేంద్రాల రైతు సంఘం నాయకులు డిమాండ్ చేశారు. దేవరపల్లి పొగాకు వేలం కేంద్రంలో బుధవారం రాజమహేంద్రవరం పొగాకుబోర్డు రీజనల్ మేనేజర్‌తో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పొగాకుబోర్డు రైతు సంఘం నాయకులు కరుటూరి శ్రీనివాస్, పరిమి రాంబా బు, విల్లూరి రాంబాబు, గద్దే శేషగిరిరావులు మాట్లాడుతూ పొగాకు వేలం ప్రక్రియలో మొదటి ఏ గ్రేడ్ సెకండ్ గ్రేడ్‌లు కొనుగోలు చేస్తున్నారని లోగ్రేడ్ పొగాకును కొనుగోలు చేయడంలేదని ఆందోళన వ్యక్తం చేశారు. పొగాకు గ్రేడ్ కిలో రూ.340 పలుకుతుండగా లోగ్రేడ్ పొగాకు రూ.235 కొనుగోలు చేశారని ఇప్పుడు లోగ్రేడ్ పొగాకును కొనడానికి పొగాకు కంపెనీ ప్రతినిధులు ముందుకు రావడంలేదని పస్టు, సెకండ్ గ్రేడ్‌లు ఏ విధంగా అయితే కొనుగోలు చేస్తున్నారో లోగ్రేడ్ పొగాకును కూడా కొనుగోలు చేయాలని కంపెనీ ప్రతినిధులతో సమావేశం ఏర్పాటుచేయాలని ఆర్ఎం ఆదిశేషయ్యకు రైతులు తెలిపారు. ఈ విషయంపై వచ్చే మంగళవారం కొయ్యలగూడెం వేలం కేంద్రంలో ఐదు పొగాకు వేలం కేంద్రాల రైతు సంఘం నాయకులతో సమావేశం నిర్వహిస్తామనిఆ తెలిపారు. కార్యక్రమంలో రైతు సంఘం నాయ కులు సత్రం వెంకటేశ్వరరావు, కాకర్ల నంది, తదితరులు పాల్గొన్నారు.

భూసారపరీక్షలలో నిర్లక్ష్యం తగదు

దివాన్‌చెరువు, మే 22: రైతులకు మేలు కలిగించే భూసార పరీక్షలుచేసే విషయంలో ప్రభుత్వం నిర్లక్ష్యధోరణి అవలంభించడం తగదని టీడీపీ జిల్లా యాదవ సాధికార కమిటీ అధ్యక్షుడు బత్తుల నాగేశ్వరరావు(నాగు) అన్నారు. బుధవారం స్థానిక విలేకరులతో ఆయన మాట్లాడుతూ రైతుల వ్యవసాయ క్షేత్రాలలోని మట్టి నమూనాలను సేకరించి వాటికి పరీక్షలు జరిపి ఏఏ పంటలకు ఏఏ ఎరువులు ఎంత మోతాదులో వాడాలో వ్యవసాయశాఖ ద్వారా తెలిపితే అన్నదాతలకు ఉపయుక్తంగా ఉంటుందన్నారు. వేసవి కాలంలో పంటపొలాలు చాలావరకూ ఖాళీగా ఉంటాయని చెప్పారు. అందుకే భూసార పరీక్షలకు వేసవికాలం ఎంతో అనుకూలమన్నారు. సంబంధిత అధికారులు ఇప్పటికైనా స్పందించి వెంటనే భూసార పరీక్షలు చేపట్టి వేగవంతంగా పూర్తిచేయాలని నాగు డిమాండ్ చేశారు.

జూన్ 1 నుంచి ఇంటర్ క్లాసులు ప్రారంభం

బిక్కవోలు, మే 22: బిక్కవోలు ఉన్నత పాఠశాలలో జూన్ 1నుంచి ఇంటర్ మొదటి సంవత్సరం క్లాసులు ప్రారంభిస్తున్నామని పాఠశాల ప్రధానోపాధ్యాయుడు పీవీ ప్రభాకరరావు బుధవారం తెలిపారు. ఈఏడాది తమ పాఠశాలకు కో-ఎడ్యుకేషన్ జూనియర్ కళాశాల మంజూరైందని ప్రస్తుతం ఎంపీసీ, సీఈసీ గ్రూపులు ప్రారంభిస్తున్నామన్నారు. మండలంలో పదో తరగతి పాసైన బాల, బాలికలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు.

ఆరోగ్యశ్రీని

అనారోగ్యశ్రీగా మార్చేసిన జగన్

- మాజీ ఎమ్మెల్సీ ఆదిరెడ్డి అప్పారావు



రాజమహేంద్రవరం సిటీ, మే 22 : ఆరోగ్యశ్రీని అనారోగ్యశ్రీగా మార్చేసిన ఘనుడు ముఖ్యమంత్రి జగన్ అని టీడీపీ సీనియర్ నేత, మాజీ ఎమ్మెల్సీ ఆదిరెడ్డి అప్పారావు అన్నారు. ఈమేరకు బుధవారం ఆయన రాజమహేంద్రవరంలో ఒక ప్రకటన విడుదల చేశారు. కమీషన్లు దండుకొన్న జగన్ ఆరోగ్యశ్రీ బిల్లులను ఆసుపత్రులకు చెల్లించకపోవడంతో వైద్యసేవలు నిలిచిపోయాయని సామాన్య ప్రజలు తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. కేంద్రం నుంచి వచ్చిన నిధులను జగన్ దారి మళ్లించాడన్నారు. ప్రజలకు అత్యవసరమైన వైద్యానికి ప్రాధాన్యం ఇవ్వకుండా అస్మదీయులకు రూ.15వేల కోట్ల వరకు జగన్ కట్టబెట్టారని మండిపడ్డారు. ఓట్ల కోసం గ్రామాల్లో వైద్యులను ఉపయోగించుకుని ప్రచారాలు చేశారని ధ్వజమెత్తారు. అరాచకం సృష్టించి బుద్దిలేకుండా బయటకు వచ్చి వైసీపీ నేతలు జోగి రమేష్, అంబటి రాంబాబులు మాట్లాడుతున్నారని అన్నారు.

బొమ్మూరులో కత్తితో బెదిరించి..

40 కాసుల బంగారం చోరీ

- కేసు నమోదు

రాజమహేంద్రవరం, మే 22(ఆంధ్రజ్యోతి): నోరు నొక్కి కత్తితో బెదిరించి దొంగతనం చేసిన ఘటనపై బొమ్మూరు పోలీస్‌స్టేషన్లో కేసు నమోదు చేశారు. ఫిర్యాదులోని వివరాలు ఇలా ఉన్నాయి. పంచాయతీ వీధిలో కామిని వెంకటలక్ష్మీ తన కుమారుడు, కోడలుతో నివాసం ఉంటున్నారు. ఈనెల 21న ఆమె కుమార్తె రామ సత్యవతి ఇంటికి పెద వాడపల్లి వెళ్లారు. అదేరోజు రాత్రి 2గంటల సమయంలో గుర్తు తెలియని వ్యక్తి కిటికీ గ్రిల్స్ తొలగించి దాని ద్వారా మెయిన్ డోర్ గొళ్లాన్ని తొలగించి ఇంట్లోకి ప్రవేశించాడు. వెంకటలక్ష్మీ వద్దకు వచ్చి నోరును బలవంతంగా నొక్కివేసి అతడి వద్ద ఉన్న చాకు తీసి పీక కోసి చంపేస్తానని బెదిరించాడు. ఆమె చేతికి ఉన్న రెండు బంగారు గాజులు, ఉంగరం లాక్కున్నాడు. బీరువా తాళం ఇవ్వకపోతే చంపేస్తానని బెదిరించడంతో ఆమె తాళం ఇచ్చారు. ఆమె ఎదురుగా ఉన్న బీరువాలో ఉన్న 6 బంగారు గాజులు, రెండు పేటల బంగారు గొలుసు తీసుకున్నాడు. కుమారుడి బెడ్‌రూం తాళం విరగ్గొట్టి ఆ గదిలోకి ప్రవేశించి కీబోర్డు తాళం కూడా తొలగించి ఒక బంగారు హారం, ఒక నల్లపూసల తాడు, ఒక నక్లెస్, 3 జతల చెవి రింగులు, ఒక జత గాజులు, బంగారు గొలుసు, బ్రాస్‌లెట్, ముద్ద బంగారం, నల్లపూసల తాడు, పెండెంట్. మొత్తం కలిపి 40కాసుల బంగారు వస్తువులు దొంగిలించాడని వెంకటలక్ష్మీ ఫిర్యాదులో పేర్కొన్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని సీఐ ఉమర్ వెల్లడించారు.

ఎమర్జెన్సీ కేసులపై ఆరోగ్యశ్రీ వైద్యసేవల ప్రభావం

- ఎమర్జన్సీ కేసులు ఆపొద్దని ప్రైవేట్ ఆసుపత్రుల యాజమాన్యాలకు డీఎంఅండ్‌హెచ్‌వో మెస్సేజ్‌లు

రాజమహేంద్రవరం అర్బన్, మే 22 : బిల్లు బకాయిలు చెల్లించాలంటూ ప్రైవేట్ ఆసుపత్రుల యాజమాన్యాలు బుధవారం నుంచి ఆరోగ్యశ్రీ వైద్య సేవలు నిలిపివేయడంతో ఆ ప్రభావం ఎమర్జెన్సీ కేసులపై పడనుంది. ప్రధానంగా ఆర్థోపెడిక్, డెలివరీ, మేజర్ శస్త్రచికిత్సలు, కార్డియాలజీ, న్యూరో తదితర కీలకమైన విభాగాల్లో సేవలు నిలిచిపోతే పరిస్థితి ఏమిటనే ఆందోళన పేద ప్రజల్లో వ్యక్తమవుతోంది. ఆరోగ్యశ్రీ సేవలు నిలిపివేస్తున్నామని ప్రైవేట్ ఆసుపత్రుల యాజమాన్యాలు ఒక పక్క చెబుతూనే మరోపక్క అత్యవసర వైద్యసేవలు కొనసాగిస్తామని చేస్తున్న ప్రకటనలపై ప్రజల్లో అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఎందుకంటే ఎమర్జెన్సీ కేసులు వస్తే వాటిని ప్రభుత్వ జిల్లా ఆసుపత్రులకు, ఇతర ప్రభుత్వ ఆసుపత్రులకు పంపించేయాలనే ఆలోచనతో ప్రైవేట్ ఆసుపత్రుల యాజమాన్యాలు ఉన్నట్టు ప్రజల్లో ప్రచారం జరుగుతోంది. బుధవారం తొలిరోజున ఇలాంటి పరిస్థితులు కనిపించలేదు. అయితే, ఆరోగ్యశ్రీ సేవలు నిలిపివేత కొనసాగితే మాత్రం ఇదే వ్యూహం అనుసరించే అవకాశం ఉందని భావిస్తున్నారు. దీంతో పేదలు, సామాన్యుల్లో తీవ్ర ఆందోళన వ్యక్తమవుతోంది. జిల్లా ఆసుపత్రుల్లో కీలకమైన కార్డియాలజీ, న్యూరో వంటి వాటికి అత్యవసర వైద్య సేవలు అంతంతమాత్రంగానే లభిస్తాయి. రాజమహేంద్రవరం జీజీహెచ్‌లో అసలు కార్డియాలజీ విభాగం కానీ, వైద్యులు కానీ లేరు. ఏదైనా ఎమర్జెన్సీ అయితే ప్రైవేట్ ఆసుపత్రులనే ఆశ్రయించాల్సి ఉంటుంది.

- ఇదిలాఉంటే, ప్రైవేట్ ఆసుపత్రుల్లో అత్యవసర వైద్యసేవలను ఎట్టి పరిస్థితుల్లోనూ ఆపొద్దని, కొనసాగించాలని కోరుతూ జిల్లా వైద్య, ఆరోగ్యశాఖాధికారి డాక్టర్ కె.వెంకటేశ్వరరావు బుధవారం జిల్లాలోని అన్ని ప్రైవేట్ ఆసుపత్రుల యాజమాన్యాలకు మెస్సేజ్‌లు పంపించారు. దీనిపై ప్రైవేట్ ఆసుపత్రుల యాజమాన్యాలు పెద్దగా స్పందించలేదని సమాచారం. బిల్లుల బకాయిలు చెల్లించే వరకూ ఆరోగ్యశ్రీ సేవలు నిలిపివేస్తామని స్పష్టం చేసినట్టు తెలిసింది.